మా కలం.. మీ వజ్రాయుధం..

APTEL 2022 / 16169

# టుడే పల్లె సాక్షి

తెలుగు దిన పత్రిక

pallesakshi2022@gmail.com youtub : pallesakshi news

PUBLISHED FROM : AMARAVATHI, VIJAYAWADA, HYD, KURNOOL, NANDYALA, KADAPA, ANANTAPUR, CHITOOR, ALL DISTRICTS IN ANDHRA PRADESH & TELANGANA

కర్నూలు : ఎడిటర్ : వి.లింగమూర్తి | సంపుటి : 3 సంచిక : 296 | పేజీలు : 8 | వెల రూ.4/- | email : pallesakshi2022@gmail.com | శనివారం 15-03-2025







# నామినేటెడ్ పదవుల్లో...

# ఆశావహులకు అవకాశం

తొలి విడతలో పదవులు రాలేదని ఎవరూ ఏమీ అనుకోవద్దని.. రెండేళ్ల పదవీకాలం ముగిసిన తర్వాత మిగిలిన వారికీ ఆ పదవుల్లో అవకాశాలు కల్పిస్తామని పార్టీ శ్రేణులకు ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు.

## 60 వేల అభ్యర్థనలు వచ్చాయి.. నిశితంగా పరిశీలిస్తున్నాం

- ముున్ముందు ఖాళీ అయ్యే స్థానాల్లో భర్తీ చేస్తాం
- త్వరలో 21 ప్రధాన ఆలయాలకు ఛైర్మన్ల నియామకం
- ఏ స్థాయిలోనూ వైకాపా నేతలతో సంబంధాలు వద్దు
- పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు
- ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టీకరణ



**అమరావతి:** తొలి విడతలో పదవులు రాలేదని ఎవరూ ఏమీ అనుకోవద్దని.. రెండేళ్ల పదవీకాలం ముగిసిన తర్వాత మిగిలిన వారికీ ఆ పదవుల్లో అవకాశాలు కల్పిస్తామని పార్టీ శ్రేణులకు ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. ఏ స్థాయిలోనూ వైకాపా నేతలతో సంబంధాలు పెట్టుకోవద్దని సూచించారు. వైకాపాకు ఓటు వేసిన వారికి సంక్షేమ పథకాలు ఇవ్వొద్దని తాను చెప్పినట్టు ఆ పార్టీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. సంక్షేమ కార్యక్రమాల అమల్లో వివక్ష ఉండదని, పార్టీలకు అతీతంగా పథకాలు అందజేస్తున్నట్లు వెల్లడించారు. సంక్షేమ పథకాలు వేరు... రాజకీయపరమైన సంబంధాలు వేరని, ఎట్టిపరిస్థితుల్లోనూ వైకాపా వారిని దరిచేరనివ్వవద్దని హెచ్చరించారు. మంత్రులు, తెదేపా ఎంపీలు, ఎమ్మెల్యేలతో శుక్రవారం ఆయన టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. 'ఇప్పటికే పదవులు తీసుకున్న వారి పనితీరును పర్యవేక్షిస్తున్నాం. ఎన్నికల్లో వారు ప్రభావం చూపించాలి. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా 21 ప్రధాన దేవాలయాలకు ఛైర్మన్లను నియమిస్తాం. నామినేటెడ్ పదవుల కోసం 60 వేల దరఖాస్తులు వచ్చాయి. వీటిని నిశితంగా పరిశీలిస్తున్నాం. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎంత జాగ్రత్తగా ఉన్నామో ఇప్పుడూ అంతే హుందాగా వ్యవహరించాలి. ప్రజామోదయోగ్యమైన పరిపాలన అందించాలి' అని చంద్రబాబు సూచించారు.

**పేర్లు సిఫార్సు చేయకుండా ఆలస్యం చేస్తున్నారు..** నామినేటెడ్ పదవుల భర్తీకి పేర్లు సిఫార్సు చేయకుండా కొంతమంది నేతలు ఆలస్యం చేస్తున్నారని చంద్రబాబు ఒకింత అసహనం వ్యక్తం చేశారు. పార్టీ కోసం కష్టపడిన వారి వివరాలను వీలైనంత త్వరగా అందించాలని సూచించారు. 'ఇన్‌ఛార్జి మంత్రులు తప్పనిసరిగా ఆయా జిల్లాల్లో పర్యటించాలి. జిల్లాలకు వెళ్లే సమయంలో జిల్లా సమన్వయకర్తలు, ఎమ్మెల్యే, ఎంపీలకు సమాచారం ఇవ్వాలి. అభివృద్ధి, ప్రభుత్వ కార్యక్రమాలపై సమీక్షలు నిర్వహించాలి. జిల్లాల మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. పర్యటనల సంఖ్య పెరగాలి. కార్యకర్తలు, నాయకులతో మమేకమవడంతో పాటు పార్టీ జిల్లా కార్యాలయానికి తప్పకుండా వెళ్లాలి. ఎక్కడా గ్రూపు రాజకీయాలకు తావు ఇవ్వకూడదు' అని చంద్రబాబు పేర్కొన్నారు.

**ఆయా వేదికల్లో సమస్యల్ని లేవనెత్తండి..** ఎమ్మెల్యేలు అసెంబ్లీలో, ఎంపీలు లోక్‌సభలో వారివారి నియోజకవర్గాల్లో ఉన్న సమస్యల్ని లేవనెత్తి, పరిష్కారంపై దృష్టి పెట్టాలని చంద్రబాబు సూచించారు. 'సౌర విద్యుత్తును ప్రోత్సహించడం మన విధానం. ప్రతి నియోజకవర్గంలో 10 వేల ఇళ్లపై రూఫ్‌టాప్ సౌర ఫలకాల ఏర్పాటు లక్ష్యంగా పెట్టుకున్నాం. రెండు కిలోవాట్‌ల సామర్థ్యం ఉన్న సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకొనే బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.20 వేల రాయితీని అదనంగా అందిస్తాం. కేంద్రం ఇచ్చే రాయితీతో కలిపితే రూ.80 వేలు వస్తుంది. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా ఏర్పాటు చేస్తాం' అని చంద్రబాబు వివరించారు.



# జగన్ నా ఆస్తులు కాజేశారు..!!

### ఆయన చేసిన అన్యాయాలన్నీ త్వరలో చెబుతా

### గత ప్రభుత్వంలో రూ.కోట్లు సంపాదించిన వారిని లోపలేయాలి... మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి

'పిఠాపురం అమ్మవారి సాక్షిగా అన్నీ నిజాలే చెబుతా. జగన్ నా ఆస్తులనూ కాజేశారు. నాకు జరిగిన అన్యాయం ఒక్కరోజు చెబితే సరిపోదు.

**రాజమహేంద్రవరం:** 'పిఠాపురం అమ్మవారి సాక్షిగా అన్నీ నిజాలే చెబుతా. జగన్ నా ఆస్తులనూ కాజేశారు. నాకు జరిగిన అన్యాయం ఒక్కరోజు చెబితే సరిపోదు. జగన్ చేసిన అన్యాయాలన్నీ త్వరలోనే చెబుతా' అని మాజీ మంత్రి, జనసేన నేత బాలినేని శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానించారు. 'మా నాన్న ఇచ్చిన ఆస్తిలో సగంపైనే అమ్ముకున్నాను.. లెక్క చేయలేదు. సవాల్ చేస్తున్నా. అప్పటి ఎమ్మెల్యేలందరిపైనా విచారణ వేయండి. నామీదా వెయ్యండి. ఎవరు తప్పు చేశారో, రూ.కోట్లు సంపాదించారో తేలుతుంది. ఈ ఉక్రోషం, బాధ నాకు, నా కుటుంబానికి తెలుసు. నాకు రాజశేఖరరెడ్డి, ఎన్టీఆర్ అంటే ఇష్టం. రాజకీయ భిక్ష పెట్టిన రాజశేఖరరెడ్డికి విధేయతతో మంత్రి పదవి నాలుగేళ్ల కాలం ఉండగానే వదిలేసి జగన్ వెంట నడిచా.

..2వ పేజీలో



# ఈ ఏడాది ఎండలు...

# భయంకరమే.. బాబోయ్..!

## తీవ్ర వడగాలులు.. జర జాగ్రత్త

తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. పగటపూట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల టెంపరేటర్ దాటాయి. ఉత్తర తెలంగాణ జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ. కేరళపై అతినీల లోహిత కిరణాల పంజా విసురుతున్నాయి. కేరళలోని పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ అయింది.

భాస్కరుడు బెంబేలెత్తిస్తున్నాడు ! బయటకొచ్చారా మాడు పగిలిపోద్ది అంటూ డేంజర్ బెల్స్ మోగిస్తున్నాడు. కాదుకూడదని బయట అడుగుపెడితే సుర్రు సుమ్మైపోద్దంటూ ఉదయం తొమ్మిది గంటల నుంచే చుక్కలు చూపిస్తున్నాడు. సాయంత్రమైనా భూమి సెగలు పొగలు కక్కుతూనే ఉంది. మే నెల వచ్చిందా? అని చూస్తే, క్యాలెండర్ మార్చి కూడా దాటలేదు. ఫిబ్రవరి నుంచి మొదటి నుంచే ఉష్ణోగ్రతలు భారీగా నమోదవుతున్నాయి. ఇక ఈ నెల మొదటి వారం నుంచే వేడి పెరుగుతోంది. ఉక్కపోతతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పుడే ఈ రేంజ్ లో ఎండలు ముదిరితే.. ముందు ముందు పరిస్థితి ఎలా ఉంటుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. తెలుగు రాష్ట్రాలు నిప్పుల గుండంగా మారిపోయాయి. తెలంగాణలో మార్చి నెలలోనే గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకుపైగా నమోదవుతున్నాయి. సాధారణం కన్నా 3.3 డిగ్రీలు

..2వ పేజీలో



# జయహో 'జయకేతనం'

### పిఠాపురంలో ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవం

### అశేషంగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు

### దక్షిణాదికి దర్పణంగా కళా ప్రదర్శనలు, ప్రసంగాలు

### సభలో పవన్ అభివాదం

**రాజమహేంద్రవరం, కాకినాడ :** ఉభయ తెలుగు రాష్ట్రాలతోపాటు తమిళనాడు, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుంచి అశేషంగా తరలివచ్చిన అభిమానుల సందోహం మధ్య జనసేన 'జయకేతనం' సభ విజయవంతమైంది. సభావేదిక చిత్రాడ గ్రామం జనసంద్రమైంది. మండుటెండను లెక్కచేయకుండా వీరమహిళలు, జనసైనికులు మధ్యాహ్నానికే సభా ప్రాంగణానికి చేరుకున్నారు. సాయంత్రం 5.15 గంటలకు జ్యోతి వెలిగించి, సభా కార్యకలాపాలకు శ్రీకారం చుట్టారు. కూచిపూడి నృత్యం, వేణుగానంతో ప్రారంభించారు. కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ స్వాగతం పలికారు. 7.30కు అధినేత పవన్ కల్యాణ్ వేదికపైకి వచ్చారు. తర్వాత 8 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలు, మంత్రులు మాట్లాడారు. అంతకుముందు ఇటీవల ఎమ్మెల్సీగా ఎన్నికైన నాగబాబు, పార్టీ నేత బాలినేని శ్రీనివాస్

..2వ పేజీలో

# నిలిచి గెలిచాం..!

## దాష్టీక ప్రభుత్వాన్ని సాగనంపాం

- రిజిస్టర్డ్ పార్టీ నుంచి రికగ్నైజ్డ్ పార్టీగా మారాం
- 100 మంది యువనాయకుల్ని దేశానికి అందిస్తాం
- భారత్‌కు బహుభాషలే మేలు
- వైరుధ్యమొస్తే విడిపోవడం కాదు.. కలిసి పరిష్కరించుకోవాలి
- జనసేన 12వ ఆవిర్భావ సభలో పవన్‌కల్యాణ్

2లో

రాజకీయాల్లో ఉండాలంటే పదవి పిచ్చి, అధికార దాహం ఉండాలి. లేదా సైద్ధాంతిక బలం ఉండాలి. పదవి, అధికారం ముఖ్యమే. కానీ దానికోసం గూండాలను వాడుకోవడం, హత్యలు చేయడం, కులాల్ని రెచ్చగొట్టడం, విద్వేషాలను రగిలించడం, కోడికత్తులు వాడుకోవడం లాంటివి నేను ఎంచుకోలేదు. సైద్ధాంతిక బలాన్నే ఎంచుకున్నా... పవన్ కల్యాణ్

'ఓడినా అడుగు ముందుకే వేశాం. మనం నిలబడి, మన పార్టీని నిలబెట్టాం. నాలుగు దశాబ్దాల చరిత్ర ఉన్న తెదేపానూ నిలబెట్టాం' అని జనసేన అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. '2019లో మనం ఓడినప్పుడు మీసాలు మెలేశారు. జబ్బలు చరిచారు. తొడలు కొట్టారు. అవమానించారు. ప్రజల్ని నిరంతరం హింసించారు. ఇదేం న్యాయం అని అడిగితే జనసేన నాయకులు, కార్యకర్తలపై కేసులు పెట్టారు. నిర్బంధంలోకి తోసేశారు. 4 దశాబ్దాల అనుభవం ఉన్న నాయకుడిని అక్రమ కేసుల్లో ఇరికించారు. వారి కార్యకర్తలు, నాయకుల్ని రోడ్డు మీదకు రావడానికి భయపడేలా చేశారు. నన్ను తిట్టని తిట్టు లేదు. చేయని అవమానం లేదు. కుట్రలు, కుతంత్రాలు చేశారు. అసెంబ్లీ గేటు కూడా తాకలేవు అని సవాల్ చేసి చరిచిన తొడల్ని బద్దలు కొట్టాం. 21 మంది ఎమ్మెల్యేలతో అసెంబ్లీలో, ఇద్దరు ఎంపీలతో పార్లమెంటులో అడుగుపెట్టాం.



పల్లె సాక్షి

శనివారం 15 మార్చి, 2025

# నిలిచి గెలిచాం

**(మొదటిపేజి తరువాయి)** దార్మీక ప్రభుత్వాన్ని ఓడించి కూటమి ప్రభుత్వాన్ని గెలిపించాం. 11 ఏళ్లలో రిజిస్టర్డ్ పార్టీ నుంచి రికగ్నైజ్డ్ (గుర్తింపు పొందిన) పార్టీగా మార్చాం' అని పవన్ పేర్కొన్నారు.

**సభకు భారీగా తరలివచ్చిన ప్రజలు, కార్యకర్తలు...** పిఠాపురంలో శుక్రవారం నిర్వహించిన జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభలో అశేషంగా తరలివచ్చిన జనసైనికులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. పదకొండేళ్ల జనసేన ప్రస్థానాన్ని, ఎన్ని కష్టాలు ఎదుర్కొని, పార్టీని ఎలా నిలబెట్టిందీ వివరించారు. 'ఇది తొలి అడుగే. ఇంకా చేయాల్సింది ఎంతో ఉంది. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వంద మంది సత్తా కలిగిన యువ నాయకుల్ని దేశానికి అందించడమే నా లక్ష్యం' అని చెప్పారు. ఆంగ్ల మీడియాలో పవన్ కల్యాణ్ సిద్ధాంతాలు మారిపోయాయంటూ వచ్చిన వార్తల్ని ప్రస్తావిస్తూ లోతైన ప్రసంగం చేశారు. దేశం కోసం పవన్ కల్యాణ్ చనిపోవాలనుకుంటున్నాడని అన్నారు.

**అవగాహన లేకుండా పార్టీ పెట్టేస్తానా?...** 'సామాజిక, చారిత్రక, రాజకీయ అంశాలపై అవగాహన లేకుండా పార్టీ పెట్టేస్తామా? ఆకాశంలోకి చూస్తూ తెల్లగడ్డం వేసుకుని సామాన్యుడికి అర్థంకాని భాషలో మాట్లాడాలా? పార్టీ పెట్టాలంటే నాన్న ముఖ్యమంత్రి అయ్యుండాలా? బాబాయ్‌ను చంపించి ఉండాలా? దశాబ్దంపాటు ఒంటరిగా పార్టీని మోయాలంటే ఎన్ని తిట్లు, ఎన్ని అవమానాలు భరించాలి? ఎంత జ్వలించాలి? ఎన్ని పోగొట్టుకోవాలి' అని జనసేనాని ప్రశ్నించారు. 'ఆంగ్ల పత్రికలో పవన్ కల్యాణ్ ఛేంజ్‌డ్ లెఫ్ట్, రైట్, సెంట్రల్ అంటూ ఆర్టికల్ రాశారు. ఎంజే అక్బర్ మతతత్వ భారతీయ జనతా పార్టీ అంటూ పుస్తకాలు రాసి తర్వాత భాజపా ఎంపీ అయిన విషయం వారికి గుర్తు రాదా? సనాతన ధర్మం నేను ఇప్పుడు కొత్తగా ఆచరించడం లేదు. నా రక్తంలోనే ఉంది. వైద్య వృత్తి వదిలి విప్లవకారుడు అయ్యాడనే తత్వం చూసి చేగువేరాను ఇష్టపడ్డా. అతను కమ్యూనిస్టు అవడం వల్ల కాదు. నా ప్రతిచర్యకు లోతైన ఆలోచన, నేపథ్యం, స్ఫూర్తి ఉంటాయి. భిన్న వ్యక్తుల నుంచి భిన్న అంశాలతో ప్రభావితమై పార్టీ సిద్ధాంతాలు రూపొందించుకున్నా' అని పవన్ పేర్కొన్నారు.

**బహు భాషలే భారతదేశానికి మేలు...** త్రిభాషా వాదన సరికాదు.. భారతదేశానికి బహుభాషలే కావాలని జనసేనాని స్పష్టం చేశారు. 'తమిళనాడులో సంస్కృతాన్ని తిడుతున్నారు. దక్షిణాదిపై హిందీని రుద్దుతున్నారంటూ మాట్లాడుతున్నారు. అలాంటప్పుడు తమిళ సినిమాల్ని హిందీలో డబ్బింగ్ చేయొద్దు. మీకు డబ్బులేమో ఉత్తరప్రదేశ్, బిహార్ వంటి రాష్ట్రాల నుంచి కావాలా? హిందీ మాత్రం వద్దా? ఇదేం న్యాయం? ఏ రాష్ట్రంలోని ముస్లింలైనా అరబిక్‌లోనే ప్రార్థిస్తారు. కానీ ఎన్నడూ ఆ భాష తమకొద్దన్న మాటే అనరు. హిందువులు మాత్రం దేవాలయాల్లో సంస్కృత మంత్రాలు చదవొద్దంటారు. అందుకే ముస్లింలను చూసి హిందువులు నేర్చుకోవాలి. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాల్లో సీట్ల సంఖ్య తగ్గిపోతుందంటూ ప్రకటనలు చేస్తున్నవారు.. నిజంగా అవి తగ్గుతాయో లేదో చర్చకు పెట్టాలి. అంతే తప్ప రూపాయి సింబల్ మార్చేసి తమిళ భాషలో పెట్టుకోవటం ఏంటి? వివేకం, ఆలోచన ఉండొద్దా?' అంటూ పవన్ కల్యాణ్ నిలదీశారు. 'ఉత్తర, దక్షిణ భారతదేశమంటూ చర్చలు పెడుతూ.. ఉత్తరాది వాళ్లు తెల్లగా ఉంటారు. మేం దక్షిణాది వాళ్లం నల్లగా ఉంటామనే మాటలతో దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని చూడొద్దు. రాజకీయ వైరుధ్యాలు సహజం. ఆ నెపంతో దేశాన్ని ముక్కలు చేయొద్దు. దక్షిణాదికి చెందిన సెంగోల్.. ఉత్తరాదిన ఉన్న పార్లమెంట్‌లో ఉంది. దీని అర్థం వైరుధ్యమొస్తే విడిపోవాలని కాదు. కలిసి పరిష్కారం వెతుక్కోవాలని. విధ్వంసం చాలా తేలిక. నిర్మించటమే కష్టం. 14 ఏళ్ల వయసులో తమిళనాడులో పెరిగినప్పుడు నేనూ వివక్ష అనుభవించా. తెలుగును రివర్స్‌లో గుల్టీ అంటూ అభ్యంతరకరంగా పిలిచేవారు. ద్రవిడ ఉద్యమ రూపకర్త పెరియార్.. రాయలసీమలోని బలిజ నాయుడు. భాషది ఏముంది? దాన్ని అడ్డం పెట్టుకుని విధ్వంసం చేయాలనే ఆలోచన సరికాదు' అని హితవు పలికారు.

**తప్పు చేసినవాళ్లను శిక్షించాల్సిందే..** 'తిరుపతి కల్తీ లడ్డూపై నేను ఆందోళన చెందా. ముస్లింలను నిందించలేదు. క్రైస్తవులను నిందించలేదు. దోషులను పట్టుకోమన్నా. చివరకు నిందితులుగా తేలింది హిందువులే కదా. సెక్యులరిజాన్ని నిజమైన స్ఫూర్తితో చూడాలి తప్ప ఓటు బ్యాంకు రాజకీయాలతో కాదు. గోద్రా మారణహోమం జరిగినప్పుడు ఖండించాలి. అందులో రెండో ఆలోచనే లేదు. అది హిందూ, ముస్లిం..ఎవరైనా మొదటితప్పు చేసిన వారిని శిక్షిస్తే పర్యవసానాలు ఇలా ఉండవు' అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

**జనసేన కార్యకర్తలతో జనసంద్రంగా మారిన కాకినాడ-పిఠాపురం 216వ జాతీయ రహదారి**

**దేశమేమైనా కేకు ముక్కా!**

ఆంధ్రప్రదేశ్‌ను విభజిస్తే దేశం నుంచి విడిపోతామని.. తెలంగాణ ఇవ్వకపోతే దేశంలో ఉండబోమని ప్రకటనలు చేసిన నాయకుల్ని అప్పట్లో చూశాం. ప్రతి ఒక్కరికీ కోపం వచ్చినప్పుడల్లా కోసుకోవడానికి భారతదేశం ఏమైనా కేకు ముక్కా? దేశ సమగ్రతను విధ్వంసం చేయటానికి ఒక్కరుంటే.. దాన్ని కాపాడటానికి నాలాంటివాళ్లు 10 కోట్ల మంది రోడ్లపైకొస్తారు. దేశం కోసం చనిపోవటానికీ నేను సిద్ధమే. జనసేన అనే శిశువు.. తనను తాను కాపాడుకోగలిగే వరకూ మనం ఈ బిడ్డను కాపాడితే అది పెద్దదై సమాజాన్ని కాపాడుతుంది. దేశాన్ని రక్షిస్తుంది. అందుకే ఈ బిడ్డను.. కంటికి రెప్పలా కాపాడుకుందామని శపథం చేద్దాం' అని పిలుపునిచ్చారు. క్లైమోర్‌మైన్ పేల్చినా లేచి చంద్రబాబు ధైర్యంగా మర్నాడు విధులకు హాజరయ్యారని గుర్తు చేసుకున్నారు. ఆయనతోపాటు లోకేశ్, గద్దర్, తన వెన్నంటి నిలిచిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీపతి రాముడు, నాదెండ్ల మనోహర్, హరిప్రసాద్ తదితరులకు పవన్ కల్యాణ్ సభావేదికపై నుంచి ధన్యవాదాలు తెలిపారు.

**సభ వద్ద బాణసంచా వెలుగులు... చంటి సినిమాలో మీనాలా పెంచారు నన్ను..** 'నేను సగటు మధ్య తరగతి మనిషిని. కోట్లు సంపాదించాలని.. పేరు రావాలని ఎప్పుడూ ఆశించలేదు. సినిమాలను కాదు, సమాజాన్ని దృష్టిలో పెట్టుకుని పెరిగినవాణ్ని. చంటి సినిమాలో మీనాలా నన్ను పెంచారు. ఇంటికి ఆలస్యంగా వచ్చినా కంగారుపడేవారు. మూడు సినిమాలు.. తొలిప్రేమ హిట్ వచ్చిన తర్వాత కూడా రాత్రి ఇంటికి ఆలస్యంగా వెళ్తే ఎందుకింత లేటయిందని నాన్న తిట్టేవారు. ఇలాంటి పరిస్థితుల్లో పెరిగిన నేను సినిమాల్లోకి, రాజకీయాల్లోకి వస్తానని అనుకోలేదు. కోట్ల మందికి సంబంధించిన రాజకీయాల్లోకి వచ్చానంటే అది భగవంతుడి రాతే.

## జగన్ నా ఆస్తులు కాజేశారు..!!

**(మొదటిపేజి తరువాయి)** మంత్రి పదవి ఇచ్చి తీసేసినా బాధపడలేదు. ఆ పదవి డోంట్‌కేర్' అని బాలినేని అన్నారు.

**లోపల వేయించాల్సింది వాళ్లను కాదు..** 'రఘురామకృష్ణరాజు ఏదో మాట్లాడితే ఆయన్ను లోపల పెట్టించి కాళ్లు, చేతులు విరగ్గొట్టించారే.. 17 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు భార్య గురించి మాట్లాడితే వారికి బాధ కలగదా' అని జగన్‌ను బాలినేని ప్రశ్నించారు. దీనిపై ఆ రోజే తాను అసెంబ్లీలో ఖండించానన్నారు. పవన్ కల్యాణ్ గురించి పోసానితో మాట్లాడించారని, పవన్ తలచుకుంటే లక్షల మంది జనసైనికులతో తుక్కుతుక్కుగా కొట్టించేవారన్నారు. కుటుంబం గురించి అలా మాట్లాడినందుకే తొమ్మిది నెలల తర్వాత అరెస్టు చేశారని, అదే తానైతే ప్రభుత్వం వచ్చిన మర్నాడే లాఠీతో రాలగొట్టించి లోపల వేయించేవాడినని బాలినేని వ్యాఖ్యానించారు. తాను అయిదుసార్లు ఎమ్మెల్యే, రెండుసార్లు మంత్రి అయ్యానన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పవన్ కల్యాణ్.. తననెప్పుడూ విమర్శించలేదని, బాలినేనిలాంటి మంచివాడు ఉన్నాడని అన్నారని గుర్తుచేసుకున్నారు. ఆ రోజే జనసేనలో చేరకపోవడం తన దౌర్భాగ్యమని బాధపడ్డారు. 'ఈ ప్రభుత్వంలో చిన్నచిన్న కార్యకర్తలను లోపలేశారు. లోపల వేయాల్సింది వాళ్లను కాదు. రూ.కోట్లు సంపాదించినవారిని, స్కాములు చేసినవారిని. పవన్ కల్యాణ్ గురించి జగన్ మాట్లాడుతూ కౌన్సిలర్‌కు ఎక్కువ అన్నారు. అయ్యా జగన్ మీ నాన్న దయతో ముఖ్యమంత్రి అయ్యావు. మళ్లీ అవ్వు చూద్దాం' అని సవాల్ విసిరారు.

**పవన్‌తో సినిమా తీయాలన్నదే కోరిక..** తాను పవన్‌ను కలిసినప్పుడు కొన్ని పత్రికలు, మీడియావారు.. బాలినేని కూటమిని విడగొడతాడని ప్రచారం చేశారని, తనవల్ల ఆయనకు చెడ్డపేరు రాకూడదని బాలినేని వ్యాఖ్యానించారు. పదవి ఆశించి జనసేనలో చేరలేదన్నారు. తన ధ్యేయం పవన్ ఇంకా ఎదగాలని, తన కోరిక ఆయనతో సినిమా తీయాలని అని వెల్లడించారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ చర్చించుకొని కష్టపడి పనిచేసిన జనసేన కార్యకర్తలకు గుర్తింపు ఇచ్చేలా చొరవ చూపాలని కోరారు. తన ప్రాణం ఉన్నంతవరకు పవన్ కల్యాణ్‌తోనే ఉంటానన్నారు.

## ఈ ఏడాది ఎండలు భయంకరమే.. బాబోయ్.!

**(మొదటిపేజి తరువాయి)** అధికంగా నమోదవుతున్నాయి. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంది. రానున్న రెండు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలకుపైగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఆదిలాబాద్, కుమురంభీం, మంచిర్యాల, జగిత్యాల జిల్లాల్లో ఎండ తీవ్రతతోపాటు వడగాలుల ప్రభావం అధికంగా ఉంటుందన్నారు. ఈ జిల్లాల్లో ఇప్పటికే ఎల్లో హెచ్చరికలు జారీ చేశామన్నారు. శనివారం గరిష్ఠ ఉష్ణోగ్రతలు 42 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశం హైదరాబాద్, చుట్టుపక్కల ప్రాంతాల్లో 39 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే ఛాన్స్ ఉంది. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఎండలు ఠారెత్తిస్తున్నాయి. ముఖ్యంగా కేరళలో అతినీలలోహిత కిరణాలు తీవ్రత తీవ్రరూపం దాల్చాయి. వాతావరణ కాలుష్యం, ఓజోను పొరకు రంధ్రాలు తదితర కారణాలతో యూవీ ఇండెక్స్ 'అత్యంత ప్రమాదకర కేటగిరీ'లోకి చేరింది. దీంతో కేరళలోని పలు జిల్లాలో ఆ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ రెడ్ అలర్ట్ ప్రకటించింది. ఆ జిల్లాలో అతినీలలోహిత కిరణాలు అధికస్థాయిలో ఉన్నట్లు గుర్తించడంతో ఈ నిర్ణయం తీసుకుంది. పలు ప్రాంతాల్లో ఇది 11 పాయింట్లుగా నమోదైంది. '11' దాటితే అత్యంత ప్రమాదకర కేటగిరీలోకి చేరినట్లు లెక్క. యూవీ కిరణాల తీవ్రత పెరిగే కొద్దీ ఓజోన్ పొర మందం తగ్గుతుంది. మనుషుల్లో చర్మ సంబంధిత సమస్యలు, కళ్ల రుగ్మతలకు కారణమవుతాయి. చర్మ క్యాన్సర్ బారిన పడే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రజలు అతినీలలోహిత కిరణాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు దీని ప్రభావం ఉంటుందని తెలిపింది. బహిరంగ ప్రదేశాల్లో పనిచేసేవారు, మత్స్యకారులు, వాహనదారులు, పర్యాటకులు, చర్మ, కంటి సంబంధిత సమస్యలతో బాధపడేవారు నేరుగా అతినీలలోహిత కిరణాల బారినపడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, బయటికి వెళ్లేటప్పుడు నూలు దుస్తులు, గొడుగులు, టోపీలు, కంటి అద్దాలు వంటివి ధరించాలని సూచించింది.

# జయహో 'జయకేతనం'

**(మొదటిపేజి తరువాయి)** తదితరులు ప్రసంగించారు. సభా ప్రాంగణంలోకి వెళ్లే మార్గాలకు ఈ ప్రాంత మహనీయులైన





డొక్కా సీతమ్మ, రాజా సూర్యారావు బహద్దూర్, మల్లాడి సత్యలింగ నాయకర్ పేర్లు పెట్టి, ఇక్కడి చారిత్రక నేపథ్యాన్ని గుర్తుకుతెచ్చారు. ప్రధాన వేదికపై జనసేన పేరును తెలుగు, ఆంగ్లం, హిందీ భాషల్లో రాయించారు. దక్షిణాదిలో కొద్దిరోజులుగా చర్చనీయాంశమవుతున్న త్రిభాషాసూత్రం విధానంపై పార్టీ వైఖరిని చాటుకున్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు.

**జనసైనికుల ఉత్సాహం**

**మేళవించిన దక్షిణాది మాటలు, పాటలు**

సభా ప్రాంగణంలో తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర ప్రాంతాలకు చెందిన ప్లకార్డులు దర్శనమిచ్చాయి. ఆయా రాష్ట్రాల కళాకారుల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పవన్ తన ప్రసంగంలోనూ ఆయా భాషల్లో ప్రసంగిస్తూ ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన అభిమానుల్లో జోష్ నింపారు. పవన్ 8.51 గంటలకు ప్రసంగం ప్రారంభించి, 10.30కు ముగించారు. బాల్యం నుంచి తాను ఎదిగిన తీరు, సినిమాల్లోకి ప్రవేశం, రాజకీయ ఆలోచనలు, తన భావజాలం తెలుసుకుని ప్రోత్సహించిన వారిని ప్రసంగంలో ప్రస్తావించారు. గద్దర్‌తో అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. పార్టీ స్థాపించాక తనకు అన్నివేళలా అండగా నిలిచిన నాదెండ్ల మనోహర్, హరిప్రసాద్‌లను అభినందించారు. తన భావజాలన్ని గుర్తించి ప్రోత్సహించిన సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీపతి రాముడిని సత్కరించి అభిమానం చాటుకున్నారు.

**ఆకట్టుకున్న అలంకరణ..** ఎన్ఆర్ఐ కొల్లిపర ప్రశాంత్ ఆధ్వర్యంలో 450 మందితో 12 రోజులపాటు నిర్మించిన సభా వేదిక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వేదికపై సుమారు 250 మంది ఆసీనులయ్యారు. కిలోమీటరు దూరం నుంచీ అభిమానులు వీక్షించడం విశేషం. విద్యుత్ వెలుగులు, బాణసంచా మోతలు, జన సైనికుల కేరింతలు, వీరమహిళల నృత్యాలు, నేతల ప్రసంగాలతో ఆద్యంతం అలరించింది. ఇటలీ నుంచి తెచ్చిన అత్యాధునిక సౌండ్ సిస్టమ్స్‌తో కూడిన లైనర్ రేస్ ఆకట్టుకున్నాయి. సభికులకు హరితద్వారాలు స్వాగతం పలికాయి. మన్యంలో డోలీల బాధ నుంచి విముక్తి కల్పించారని పవన్ కల్యాణ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ పెట్టిన ఫ్లెక్సీలు ఆలోచింపజేశాయి. వీఐపీలు, ముఖ్యులు, మీడియా ఇలా అన్నివర్గాలకూ హాలోగ్రామ్‌తో కూడిన పాసులు జారీ చేశారు. సభ జరిగిన చిత్రాడ గ్రామం గూగుల్‌లో ట్రెండ్ అయ్యింది.

**సభకు పెద్ద సంఖ్యలో వచ్చిన కార్యకర్తలు, అభిమానులు... వాలంటీర్ల సేవలు...** ఎండ తీవ్రత దృష్ట్యా ఉపశమనానికి ఎక్కడికక్కడ పుచ్చకాయ ముక్కలు, మజ్జిగ, తాగునీరు, ఓఆర్ఎస్, బిస్కట్లు, భోజన సదుపాయం కల్పించారు. ఏడు వైద్య శిబిరాలు, 14 అంబులెన్సులు, తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. కత్తిపూడి-కాకినాడ మార్గంలో నాలుగు చోట్ల భోజనం సమకూర్చారు. వాలంటీర్లు విశేష సేవలందించగా, పోలీసులు పటిష్ఠ బందోబస్తు నిర్వహించారు. పవన్ పారిశుద్ధ్య కార్మికులు, వాలంటీర్లు, పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రశ్నించే పార్టీ.. సమస్యలు పరిష్కరించే పార్టీగా మారింది

**: నాదెండ్ల మనోహర్**

జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రాడలో జయకేతనం పేరుతో సభను ఏర్పాటుచేశారు. ఈ సభకు భారీ ఎత్తున ప్రజలు హాజరయ్యారు. ఈ సభలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. జనసేన పార్టీ ప్రశ్నించే పార్టీ నుంచి ప్రజా సమస్యలను పరిష్కరించే పార్టీగా మారిందంటూ వెల్లడించారు. అలాగే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల గురించి ఆయన ప్రస్తావించారు. ఎన్నో అవమానాలు ఎదుర్కొని పవన్ కళ్యాణ్ నిలబడ్డారని, ఆయనకు మరింత అండగా ఉండాలంటూ పిలుపునిచ్చారు. ఆయన కేవలం రాష్ట్రానికే కాదు.. దేశానికి ఉపయోగపడేలా పవన్ కళ్యాణ్‌కు మద్దతుగా నిలబడాలన్నారు. అలాగే గతంలో సభలకు అనుమతి ఇవ్వకుండా పోలీసులు ఇబ్బంది పెట్టేవారని, ఇప్పుడు సభకు అనుమతి ఇచ్చిన పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఈ సభ జరిగేందుకు ఎంతో కష్టపడిన పార్టీ నేతలు, వాలెంటీర్లకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీకి సంబంధించి ఏ కార్యక్రమం చేపట్టినా పవన్ కళ్యాణ్ సొంత డబ్బులు ఇచ్చేవారు అని గుర్తు చేసుకున్నారు.

## రాజధాని అమరావతికి 300 బస్సులు

**ఏర్పాటు చేసిన టీటీడీ!**

**వెంకటపాలెంలో జరుగనున్న శ్రీనివాస కళ్యాణోత్సవానికి 27,000 మంది భక్తులు హాజరు కానున్నారు. టీటీడీ ఈవో శ్యామలరావు విస్తృత ఏర్పాట్లను వెల్లడించారు. 300 బస్సులను ఏర్పాటు చేశారు. పూల అలంకరణ, భక్తి సంగీత కార్యక్రమాలు, ప్రసాదాల పంపిణీతో కళ్యాణోత్సవం వైభవంగా జరుగనుంది. విద్యుత్ అలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా ఉంటాయి.**

వెంకటపాలెంలో శనివారం సాయంత్రం జరుగనున్న శ్రీనివాస కళ్యాణోత్సవాన్ని 27,000 మంది భక్తులు వీక్షించేలా ఏర్పాట్లు చేసినట్లు టీటీడీ ఈవో జె.శ్యామలరావు వెల్లడించారు.



శుక్రవారం ఆలయం ముందు ఉన్న క్యాంపు కార్యాలయంలో టీటీడీ అధికారులు, జిల్లా అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. సీఆర్డీఏ పరిధిలోని వెంకట పాలెంలో మార్చి 15 శనివారం సాయంత్రం జరుగనున్న శ్రీనివాస కళ్యాణోత్సవానికి ఏర్పాట్లు పూర్తి అయ్యాయని టిటిడి ఈవో వెల్లడించారు. సీఆర్డీఏ పరిధిలోని 24 గ్రామాల ప్రజలు వేంకట పాలెం చేరేందుకు వీలుగా టిటిడి దాదాపు 300 బస్సులను ఏర్పాటు చేసింది. తుళ్లూరు, తాడేపల్లి, తాడికొండ, మంగళగిరి మండలాల ప్రజలు సులువుగా కల్యాణ వేదిక ప్రాంగణానికి చేరుకునేందుకు వీలుగా బస్సులను ఏర్పాటు చేశారు. అదేవిధంగా విజయవాడ నుండి అమరావతికి బస్సు సౌకర్యం విరివిగా ఉన్న నేపథ్యంలో మందడం నుండి ప్రతి 5 నిమిషాలకు ఒక బస్సును ఏర్పాటు చేశారు. తద్వారా మందడం నుండి కల్యాణ వేదిక ప్రాంగణానికి చేరుకునేందుకు బస్సు సౌకర్యం కల్పించింది. అదేవిధంగా శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం, పరిసర ప్రాంతాల్లో పుష్పాలంకరణ చేసేందుకు వేగంగా పనులు జరుగుతున్నాయి. దాదాపు 4 టన్నుల ఫ్లవర్స్, 30,000 కట్ ఫ్లవర్స్, ఆలయంలో మామిడి, అరటి, టెంకాయ తోరణాలతో అలంకరించనున్నారు. శ్రీవారి కల్యాణానికి పూలమాలలు టిటిడి గార్డెన్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం 4 గం.ల నుండి 5 గం.ల వరకు చెన్నైకి చెందిన శ్రీమతి నిత్యశ్రీ మహదేవన్ గ్రూప్ ఆధ్వర్యంలో భక్తి సంగీత కార్యక్రమాలు జరుగనున్నాయి. సాయంత్రం 5 గం.ల నుండి 6.15 గం.ల వరకు చెన్నైకి చెందిన ప్రియా సిస్టర్స్ అన్నమాచార్య సంకీర్తనలను కల్పించనున్నారు. తదనంతరం కల్యాణోత్సవంలో శ్రీ అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో కీర్తనలను ఆలపించనున్నారు. శ్రీనివాస కళ్యాణోత్సవానికి వచ్చే భక్తులకు శ్రీవారి లడ్డు, పసుపు, కుంకుమ ప్యాకెట్, పసుపు దారం, కంకణాలు, శ్రీవారి పుస్తక ప్రసాదం, కల్యాణోత్సవం అక్షింతలు కలిపి ఒక బ్యాగ్ లో పంపిణీ చేయనున్నారు. శ్రీనివాస కల్యాణ వేదిక ప్రాంగణం ప్రాంతంలో 5 వేల ఫ్లడ్ లైట్లు, 25 జనరేటర్స్, 18 ఎల్ఈడీ స్క్రీన్ లు, దశావతారాలు, శ్రీవేంకటేశ్వరుడు, శ్రీ పద్మావతీ అమ్మవార్ల కటౌట్లు, ఆలయం పరిసరాలలో 60 తోరణాలతో పాటు శ్రీవేంకటేశ్వర ఆలయంలో విద్యుత్ అలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

**ప్రజల దృష్టి మళ్లించేందుకే మీటింగ్!**

## తమిళనాడు సీఎం స్టాలిన్‌పై కిషన్ రెడ్డి ఫైర్

తమిళనాడు సీఎం ఎంకె స్టాలిన్ నేతృత్వంలోని తమిళనాడు ప్రభుత్వం చేసిందేం లేక.. ప్రజల దృష్టిని మళ్లించడానికి డీలిమిటేషన్‌పై మీటింగ్ అంటూ కొత్త సమస్యలను



లేవనెత్తుతోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరుగుతుందని, ఈ అంశంపై చర్చించేందుకు ఆయన దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ప్రధాన పార్టీల నేతలతో ఓ మీటింగ్ ఏర్పాటు చేయబోతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఏపీ మాజీ సీఎం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఆహ్వానాలు పంపారు. ఈ నేపథ్యంలో కిషన్ రెడ్డి స్పందిస్తూ.. స్టాలిన్‌పై విమర్శల వర్షం కురిపించారు. ఆయన మాట్లాడుతూ.. తమిళనాడులో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఈ 4 సంవత్సరాలలో స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే భారీ అవినీతి, శాంతిభద్రతలలో భారీ వైఫల్యాలు, పన్నులు, విద్యుత్ ఛార్జీల పెంపుదలతో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందని, ఈ అంశాలను పక్కదారి పట్టించడం తప్పా ఇంకేం చేయడం లేదని అన్నారు. రూ.1,000 కోట్ల విలువైన లంచాలకు సంబంధించిన పత్రాలను వెలికితీసిన తర్వాత తమిళనాడులో మద్యం సరఫరా చేసే కంపెనీలపై జరుగుతున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాడుల నుండి దృష్టిని మళ్లించాలని డీఎంకే డీలిమిటేషన్‌పై మీటింగ్ పెడుతోందన్నారు. జాతీయ విద్యా విధానాన్ని మసకబారడానికి డీఎంకే కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ఇటీవలె తమిళనాడు రాష్ట్ర బడ్జెట్ 2025-26 సందర్భంగా రూపాయి చిహ్నం స్థానంలో తమిళ భాషలో ఆర్ఎస్ అని పెట్టడం రాజ్యాంగాన్ని ధిక్కరించడమే అన్నారు. డీలిమిటేషన్ విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా బహిరంగంగా ప్రకటించిన విషయాన్ని కిషన్ రెడ్డి గుర్తు చేశారు.

### మంచి చెడులను తెలియజేసే
## బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులదే...

**ఆళ్ళగడ్డ (పల్లె సాక్షి న్యూస్)** చిన్నారులకు మంచి చెడులను తెలియజేసే బాధ్యత మొదట తల్లిదండ్రులపై, ఉపాధ్యాయులదేనని ఐదవ జిల్లా అదనపు జిల్లా జడ్జి ఆర్ వి వి ఎస్ మురళీకృష్ణ తెలిపారు.





పట్టణంలోని ఎద్దుల పాపమ్మ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు పిల్లల రక్షణ లైంగిక నేరాలపై గురువారం ప్రధానోపాధ్యాయులు వీర రాఘవయ్య ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ చిన్నారులకు బాల్యం నుంచే మంచి చెడుల గురించి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పాఠశాలలకు వచ్చి చిన్నారులకు మంచి చెడుల గురించి తెలపాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఇటీవల కాలం లో లైంగిక దాడులు దిగిపోవడం మనం చూస్తూనే ఉన్నా మని ఇది బాధాకరమైన అంశమన్నారు. కొత్త వ్యక్తులు అసభ్యమైన స్పర్శలతో ఇబ్బంది పెట్టే వ్యక్తులు కనబడితే ధైర్యంగా తల్లిదండ్రులకు లేదా పెద్దలకు లేదా పోలీసులకు తెలియజేయాలన్నారు. లైంగిక దాడులకు పాల్పడిన వారికి కఠిన శిక్షలు ఉంటాయని గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ ప్రమోద్ కుమార్, ఎంఈఓ శోభా వివేకవతి బార్ కౌన్సిల్ సభ్యులు న్యాయవాదులు పాల్గొన్నారు.

### కాశిరెడ్డి నాయన ఆశ్రమం కుల్చివేతలపై
## పవన్ కళ్యాణ్ రాజీనామా చేయాలి

**ఆళ్ళగడ్డ (పల్లె సాక్షి న్యూస్)** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో దేవాలయాల మీద దాడులు పెరిగిపోతున్నాయని భూమా కిషోర్ రెడ్డి ఆరోపించారు.



గురువారం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ రెండు రోజుల క్రితం కడప జిల్లా లోని కాశినాయన ఆశ్రమం లో అక్రమ కట్టడాలు ఉన్నాయని ఫారెస్ట్ అధికారులు కూల్చి వేయడం జరిగిందన్నారు. 20 సంవత్సరాలకు పైగా కాశిరెడ్డి నాయన ఆశ్రమాల ద్వారా అన్నదానం జరుగుతుందన్నారు. కాశిరెడ్డి నాయన ఆశ్రమాల్లో స్వచ్ఛందంగా దాతలు ముందుకు వచ్చి అన్నదానం చేయడం జరుగుతుందన్నారు. అలాంటి క్షేత్రాన్ని అక్రమ కట్టడాలు ఉన్నాయన్న ఆరోపణలతో ఫారెస్ట్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించి కూల్చి వేయడం జరిగింది. సనాతన ధర్మ పరిరక్షకుడనని, హిందూ పరిరక్షణ కోసం ఎన్నో చట్టాలు తేవాలని మాట్లాడిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పరిధిలో నే అటవీ శాఖ ఉందని ఆ శాఖ పరిధిలోని కూల్చివేయడం జరిగిందన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అసెంబ్లీలో కట్టడాల కూల్చివేత పై ప్రభుత్వం తరఫున క్షమాపణ చెప్పారని ఆశ్రమాన్ని తిరిగి నిర్మిస్తామని చెప్పడం జరిగిందన్నారు. దేవాలయాలను పరిరక్షిస్తామని చెప్పి వాటికే శఠగోపం పెడితే ఎలా అని ప్రశ్నించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు తన శాఖల మీదే పట్టు లేకుంటే ఎలా అని కట్టడాల కూల్చివేత ఘటనకు ఆయన నైతిక బాధ్యత వహిస్తూ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

### యువత పేరుతో వైసీపీ...
## కొత్త డ్రామాలకు తెర లేపింది

**మీరే ఫీజు బకాయిలు పెట్టి.. మళ్లీ నిరసనలు చేస్తారా**

**వైసీపీ యువత పోరుపై ఎమ్మెల్యే దగ్గుపాటి ఆగ్రహం**

**ఫీజ్ రీయింబర్స్‌మెంట్ పై చర్చకు సిద్ధమని మంత్రి లోకేష్ చెప్పారు**

**మీరు అసెంబ్లీకి రాకుండా వీధి నాటకాలు ఏంటి..ఎమ్మెల్యే దగ్గుపాటి**

**అనంతపురం :** అధికారంలో ఉన్నప్పుడు లక్షల కోట్లు అప్పులు చేసి.. ఇప్పుడు నిరసల పేరుతో వైసీపీ డ్రామాలు ఆడుతోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం వైసీపీ చేపట్టిన యువత పోరు కార్యక్రమంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయిన తర్వాత ఉనికి కోసం.. ఇలాంటి పెయిడ్ నిరసనలు చేస్తున్నారని విమర్శలు చేశారు. మీ పాలనలో విద్యా వ్యవస్థను పూర్తిగా నాశనం చేశారన్నారు. గత ప్రభుత్వం పెట్టిన బకాయిల్లో ఈ ఏడాది ఇప్పటికే కూటమి ప్రభుత్వం రూ.788 కోట్లు చెల్లించిందన్నారు. ఇంకా వైసీపీ హయాంలో పేరుకుపోయిన బకాయిలను తెలుగుదేశం ప్రభుత్వంలో విడతల వారీగా చెల్లిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం అప్పులు చేసి ఖజానాను ఖాళీ చేసిందని, ఇప్పుడు జగన్మోహన్‌రెడ్డి యువత పోరు పేరిట వీధి నాటకాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. ఫీజ్ రీయింబర్స్‌మెంట్‌పై చర్చకు సిద్ధంగా ఉన్నామని మా ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చెప్పారన్నారు. కానీ చర్చకు రాకుండా కేవలం నినాదాలు చేసి.. గందరగోళం సృష్టించారని..వైసీపీ ఎమ్మెల్సీలపై విమర్శలు చేశారు. ఉద్యోగాలు, ఉపాధి కల్పనపై మాట్లాడేందుకు కూడా ప్రభుత్వం రెడీగా ఉందన్నారు. మొదట్లో ఫీజు పోరు అని.. ఆతర్వాత యువత పోరుగా మార్చారంటే.. అసలు ఏ అంశంపై పోరాడుతున్నారో వారికే స్పష్టత లేదన్నారు. పైగా అనంతపురంలో కొందరు నాయకులు తమ స్థాయి మరచి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ మాట్లాడుతున్నారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో కచ్చితంగా విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు చెల్లిస్తుందని, ఉద్యోగాలు కూడా కల్పిస్తుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు..

## గౌరాపురంలో ఇంటింటికి 104 సేవలు

**డాక్టర్ కమల్ రోహిత్**

**ఓడి చెరువు :** మండల పరిధిలోని పలు గ్రామాల్లో గురువారం 102 వైద్య సేవలు నిర్వహించిన వైద్యాధికారి కమల్ రోహిత్ తెలిపారు. మండలంలోని గౌరపురం గ్రామంలో ప్రజలకు 104 వైద్య సిబ్బంది బీపీ ,షుగర్ ,ఆ స్త్రావా తో పాటు గర్భవతులు, బాలింతలు, చిన్న పిల్లలకు దీర్ఘకాలిక జబ్బులతో బాధపడుతున్న వారికి సలహాలు ,సూచనలు వ్యక్తిగత పారిశుభ్రత పై అవగాహన కార్యక్రమాలు,ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు.

# ఎగువ అహోబిలంలో వైభవంగా రథోత్సవం

**భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తులు...1000 లీటర్ల మజ్జిగ పంపిణీ చేసిన రంగారావు గోష్టి సభ్యులు**

























**ఆళ్ళగడ్డ (పల్లె సాక్షి న్యూస్)** రాష్ట్రంలో ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన ఎగువ, దిగువ అహోబిల దేవస్థానంలో 46వ పీఠాధిపతి శ్రీవన్ శఠగోప రంగనాథ యతీంద్ర మహాదేశికన్ స్వామి ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా అందులో భాగంగా గురువారం ఎగువ అహోబిలంలో శ్రీ జ్వాల నరసింహస్వామి శ్రీదేవి భూదేవి అమ్మవార్ల రథోత్సవం వైభవంగా జరిగింది. ఉత్సవ మూర్తులైన శ్రీ జ్వాల నరసింహస్వామి శ్రీదేవి భూదేవి అమ్మవార్లను అర్చకులు ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. సాంప్రదాయం ప్రకారం ఊరేగింపుగా వచ్చి మామిడి తోరణాలు, పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించిన రథమండపములో స్వామివారిని, అమ్మవార్లను ఆసీనులను చేశారు. మొదటి పూజ అనంతరం రథానికి కూష్మాండ బలి ఇచ్చి వేలాది మంది భక్తుల గోవింద నామ స్మరణల మధ్య రథోత్సవం ఆలయ మాడా వీధుల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ స్వామి అమ్మవార్లకు కళ్యాణం జరిగిన రోజున దర్శించుకోలేని భక్తుల కోసం, లోక కల్యాణం కోసం రథోత్సవ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. డి.ఎస్.పి ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో రూరల్ సీఐ మురళీధర్ రెడ్డి రథోత్సవ కార్యక్రమ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

**శ్రీ రంగారావు గోష్టి సభ్యుల సహకారంతో 1000 లీటర్ల మజ్జిగ వితరణ...** ఎగువ అహోబిలం లో శ్రీ రంగారావు గోష్టి సభ్యుల సహకారంతో బ్రహ్మోత్సవాల్లో విచ్చేసిన భక్తులకు 1000 లీటర్ల మజ్జిగను భక్తులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఏ డి ఈ రవికాంత్ చౌదరి ఉప్పల ప్రసాదు, మల్లె వీరచంద్ర ,శేషు నాయక్, ఎలక్ట్రికల్ సిబ్బంది పాల్గొన్నారు.

**దిగువ అహోబిలంలో....**

దిగువ అహోబిలంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం ఉదయం అహోబిలం 46వ పీఠాధిపతి ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల ఆచార్యులు, అర్చక బృందం ఉత్సవ మూర్తి ప్రహ్లాద వరద స్వామికి కాళింగ నర్తనోత్సవ అలంకారం చేశారు. అలాగే శ్రీదేవి భూదేవి అమ్మవార్లను కూడా ప్రత్యేకంగా అలంకరించారు. పూజలు నిర్వహించిన అనంతరం. స్వామి అమ్మవార్లను ఆలయమాడ విధులలో గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామోత్సవంలో భాగంగా మఠానికి చేరుకున్న స్వామి అమ్మవార్లను పీఠాధిపతి స్వామి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం ఉత్సవ మూర్తులను పూజా మందిరంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన గంగాల%శీ% లోని నీళ్లలో కూర్చుండబెట్టి తోటి తిరుమంజనం కార్యక్రమం నిర్వహించారు. రాత్రి ఉత్సవమూర్తి ప్రహ్లాద వరదస్వామి అశ్వవాహనం పై భక్తులకు దర్శనం ఇచ్చారు. ప్రత్యేక పూజలు అనంతరం ఆలయ మాడ వీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు. ఈ బ్రహ్మోత్సవ కార్యక్రమాలు అహోబిలం మఠం జనరల్ మేనేజర్ మురళీధరన్, జాబితా సలహా సభ్యులు వైకుంఠం, మనియార్ / అడ్మినిస్ట్రేటివ్ సుదర్శన్ ల ఆధ్వర్యంలో వైభవంగా జరుగుతున్నాయి.

### దాసోజు శ్రవణ్ ఎమ్మెల్సీ...
## అభ్యర్థి ఎంపికపై హర్షం

**ఆళ్ళగడ్డ (పల్లె సాక్షి న్యూస్)** ఉద్యమ నాయకుడు విశ్వకర్మ దాసోజు శ్రవణ్ కు బి ఆర్ ఎస్ పార్టీ నుండి శాసనమండలి అభ్యర్థిగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం



కల్పించడంపై ఆళ్లగడ్డ విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు రామాచారి విశ్వకర్మ హర్షం వ్యక్తం చేశారు. పట్టణంలోని స్వగృహంలో గురువారం ఆయన మాట్లాడుతూ తెలంగాణలో విశ్వబ్రాహ్మణులకు తగిన ప్రాధాన్యత ఇస్తుంది అనడానికి శాసనమండలి అభ్యర్థిగా విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన దాసోజు శ్రవణ్ ను ఎంపిక చేయడంపై బి ఆర్ ఎస్ పార్టీకి ధన్యవాదాలు తెలియజేశారు. దాసోజు శ్రవణ్ శాసనమండలికి ఎన్నికయ్యే అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్లో కూడా విశ్వబ్రాహ్మణులకు శాసనమండలి సభ్యులుగా అవకాశం కల్పించాలని గతంలో నారా లోకేష్ యువగళం పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీని గుర్తు చేశారు. రాష్ట్ర శాసనమండలిలో విశ్వబ్రాహ్మణులకు అవకాశం కల్పించి విశ్వబ్రాహ్మణులకు ప్రభుత్వం తగిన గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ఉషారాణికి మహిళా ధాత్రి పురస్కారం

**ఆళ్లగడ్డ (పల్లె సాక్షి న్యూస్)** సేవారంగంలో విశిష్ట సేవలందిస్తున్న ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు ఉషారాణిని మహిళా ధాత్రి పురస్కారం భరించింది. వివరాల్లోకెళితే పట్టణానికి






చెందిన గృహిణి ఉషారాణి ఇన్నర్ వీల్ క్లబ్ ద్వారా ఎంతోమందికి ప్రత్యక్షంగా పరోక్షంగా సేవలందిస్తోంది. ఈమె చేసిన చేస్తున్న సేవలను గుర్తించిన పోరుమామిళ్ల మండలం సగిలేరు వద్ద ఉన్న వివేకానంద ఆశ్రమ నిర్వాహకులు ఈమెను ఈనెల 7వ తేదీ ఘనంగా సన్మానించడంతోపాటు మహిళా దాత్రి పురస్కారాన్ని అందజేశారు. అలాగే పట్టణానికి చెందిన కాళి కామాత ఆలయ మహిళా కమిటీ సభ్యులు మహిళా దినోత్సవం రోజున ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత ఉషారాణి గురువారం మాట్లాడుతూ ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షులుగా తాను గతంలో చేసిన ప్రస్తుతం చేస్తున్న సేవలను గుర్తించి సన్మానించడం హర్షణీయమన్నారు. ఈ సన్మానం తన బాధ్యతను మరింత పెంచిందని ఆమె పేర్కొన్నారు. భవిష్యత్తులో తన సేవలను విస్తరించిందుకు కృషి చేస్తానన్నారు.

### రామాయణాన్ని తెలుగు భాషలోనికి అనువదించిన
# తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ

**: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు :** సంస్కృత రామాయణాన్ని తెలుగు భాషలోనికి అనువదించిన తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తొలి తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ జయంతిని పురస్కరించుకొని వారి చిత్ర పటానికి పూలమాల వేసి జిల్లా కలెక్టర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాల్మీకి రచించిన రామాయణాన్ని సంస్కృతం నుండి సరళంగా అందరికీ అర్థమయ్యే రీతిలో తెలుగు భాషలోనికి రచించిన కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబను స్మరించుకోవడం సంతోషించదగిన విషయమన్నారు. వ్యవహారిక భాషలో రామాయణం అందరికీ అర్థమయ్యే విధంగా, రామాయణాన్ని చక్కగా వివరించడంలో మొల్ల పాత్ర ఎంతో గొప్పదని కలెక్టర్ పేర్కొన్నారు. ఆ రోజుల్లో చదువు అందుబాటులో ఉండడమే చాలా తక్కువని, ఆడవారికైతే ఇంకా తక్కువగా ఉండేదని, అలాంటి కాలం లో సంస్కృతం అభ్యసించి తెలుగు వ్యాకరణాలు అన్ని తెలుసుకొని రామాయణం లాంటి మహా గ్రంధాన్ని తెలుగులోకి రచించగలిగి ప్రజలకు అందించడం అంటే చిన్న విషయం



కాదన్నారు. ఇందుకోసం ఎన్నో పోరాటాలు, వ్యక్తిగత సమస్యలు ఎదుర్కొని ఉండొచ్చన్నారు. తెలుగులో రామాయణం లాంటి గొప్ప కావ్యం అందించిన వారి దీక్ష, పట్టుదల అందరికీ స్ఫూర్తిదాయకం, మార్గదర్శకం అని కలెక్టర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, సెట్కూరు సీఈవో డాక్టర్ కె వేణుగోపాల్,వివిధ కుల సంఘాల నాయకులు, పాల్గొని కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబకు ఘనంగా నివాళులర్పించారు.

### ప్రముఖ పారిశ్రామికవేత్త నారాయణం మురళి

### రు.1,20,000 విలువగల సీసీ కెమెరాలు కాకినాడ జిల్లా

# పోలీస్ శాఖకు బహూకరణ

**కృతజ్ఞతలు తెలిపిన కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్**

**కాకినాడ** : సర్పవరం పోలీస్ స్టేషన్ పరిధిలో సూర్యారావు పేటకు చెందిన ఎన్ సి ఎస్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ నారాయణం మురళి రూ. 1,20,000/- విలువగల సీసీ కెమెరాలు మరియు ఇతర సాంకేతిక పరికరములను ఎస్ డి పి ఓ కాకినాడ ఏ ఎస్ పి మనీష్ దేవరాజ్ పాటిల్, సర్పవరం సి ఐ బి. పెద్దిరాజు వారి సమక్షంలో జిల్లా ఎస్పీ వారికి బహుకరించారు.వీటిలో సీసీ కెమెరాలు-12, ఆప్టికల్ ఫైబర్ కేబుల్-2000 మీటర్ల నెట్వర్క్ స్విచ్స్-3,16 ఛానల్ నెట్వర్క్ వీడియో రికార్డర్ ( ఎన్.వి.ఆర్ )-1,4 టిబి హార్డ్ డిస్క్-1 కలిగి ఉన్నాయి. వీటిని బహుకరించినందుకు ఎన్ సి ఎస్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ నారాయణం మురళి ని కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్, అభినందించారు.ఈ కార్యక్రమంలో సీఐ సర్పవరం పెద్దిరాజు, ఎన్ సి ఎస్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ డి ఎన్. శిషిర్, హెచ్ ఆర్ పి ఎస్ ఎన్ మూర్తి లు పాల్గొన్నారు.



## టెన్త్ విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణం

**ఆత్రేయపురం** : రాష్ట్ర ప్రభుత్వం పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం. శ్రీనివాస రావు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఎస్.ఎస్.సి (పదో తరగతి) పరీక్షలకి హాజరయ్యే విద్యార్థులు కేవలం వారి హాల్ టికెట్ ఆధారంగా ఏ విధమైన బస్సు పాస్ లేకపోయినా కూడా పల్లెవెలుగు, అల్ట్రా పల్లె వెలుగు బస్సులలో ఈ నెల 17 వ తేదీ నుండి 31 వ తేదీ వరుకు పదో తరగతి పరీక్షలు ఉన్న రోజులలో ఈ ఉచిత ప్రయాణం చేయవచ్చునని ఆయన తెలిపారు. పరీక్ష జరిగే సమయంలోనే పదవ తరగతి విద్యార్థులు బస్సుల్లో ఉచిత ప్రయాణం చేయువచ్చునని కోనసీమ జిల్లా పరిధిలోని విద్యార్థులు అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం. శ్రీనివాస రావు కోరారు.




### రామాయణాన్ని తెలుగు భాషలోనికి అనువదించిన

# తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు** : సంస్కృత రామాయణాన్ని తెలుగు భాషలోనికి అనువదించిన తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తొలి తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ జయంతిని పురస్కరించుకొని వారి చిత్ర పటానికి పూలమాల వేసి జిల్లా కలెక్టర్ నివాళు లర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాల్మీకి రచించిన రామాయణాన్ని సంస్కృతం నుండి సరళంగా అందరికీ అర్థమయ్యే రీతిలో తెలుగు భాషలోనికి రచించిన కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబను స్మరించుకోవడం సంతోషించదగిన విషయమన్నారు.. వ్యవహారిక భాషలో రామాయణం అందరికీ అర్థమయ్యే విధంగా, రామాయణాన్ని చక్కగా వివరించడంలో మొల్ల పాత్ర ఎంతో గొప్పదని కలెక్టర్ పేర్కొన్నారు. ఆ రోజుల్లో చదువు అందుబాటులో ఉండడమే చాలా తక్కువని, ఆడవారికైతే ఇంకా తక్కువగా ఉండేదని, అలాంటి కాలం లో సంస్కృతం అభ్యసించి తెలుగు వ్యాకరణాలు అన్ని తెలుసుకొని రామాయణం లాంటి మహా గ్రంధాన్ని తెలుగులోకి రచించగలిగి ప్రజలకు అందించడం అంటే చిన్న విషయం కాదన్నారు. ఇందుకోసం ఎన్నో పోరాటాలు, వ్యక్తిగత సమస్యలు ఎదుర్కొని ఉండొచ్చన్నారు... తెలుగులో రామాయణం లాంటి గొప్ప కావ్యం అందించిన వారి దీక్ష, పట్టుదల అందరికీ స్ఫూర్తిదాయకం, మార్గదర్శకం అని కలెక్టర్ కొనియాడారు.ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, సెట్కూరు సీఈవో డాక్టర్ కె వేణుగోపాల్,వివిధ కుల సంఘాల నాయకులు, పాల్గొని కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబకు ఘనంగా నివాళులర్పించారు.



## తొలి తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్లబాంబ జయంతి

**కాకినాడ** : తొలి తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ చిత్ర పటానికి నివాళు లర్పించిన కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్, తొలి తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయం లో వారి చిత్రపటాన్ని పుష్ప మాలాంకృతం చేసి అంజలి ఘటించి నివాళులర్పించిన జిల్లా ఎస్ పి ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి పరిపాలన ఎం జె వి భాస్కరరావు, అదనపు ఎస్పీ ఏ ఆర్ శ్రీనివాసరావు, ఎస్ డి పి ఓ కాకినాడ ఏ ఎస్ పి మనీష్ దేవరాజ్ పాటిల్,ఐపీఎస్ ఎస్ డి పి ఓ పెద్దాపురం శ్రీహరి రాజు, డీఎస్పీ ఎ ఆర్ శ్రీహరి రావు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## వాడపల్లి వెంకన్నకు లక్ష రూపాయలు విరాళం

**ఆత్రేయపురం** : కోనసీమ తిరుమల తిరుపతి వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు విరాళం అందజేశారు. రావులపాలెం మండలం ఊబలంక గ్రామానికి చెందిన




మేడపాటి అశ్వినిరెడ్డి, వారి కుటుంబ సభ్యులు 1,01,116 రూపాయలు వకుళమాత అన్నప్రసాద భవన నిర్మాణానికి విరాళంగా ఆలయ అధికారులకు అందజేశారు. దాతలకు వెంకటేశ్వర స్వామి చిత్రపటం అందజేసి సత్కరిం చారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరావు కృతజ్ఞతలు తెలిపారు.

### అక్రమార్కులతో కుమ్మకై నిర్మాణాలకు...

# లోపాయి కారిగా సహకరిస్తే సహించేది లేదు

**తాసిల్దార్ తో సిపిఐ నియోజక వర్గ కార్యదర్శి ముసుగు మధు, ప్లంబర్ , సిపిఐ నాయకులు**

**ధర్మవరం** : ధర్మవరం పట్టణం లో నకిలీ ప్లంబర్స్ కు యూనియన్ మాటున భూ దోపిడీకి పాల్పడిన వ్యక్తులను కాపాడుతూ వారి అక్రమ నిర్మాణాలకు లోపాయి కారీగా సహకరిస్తే సహించే ప్రసక్తి ఉండదని ధర్మవరం నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి ముసుగు మధు పేర్కొన్నారు. పట్టణంలోని 650 - 2 సర్వే నంబర్లు ప్లంబర్ యూనియన్ పేరు చెప్పుకొని ముగ్గురు వ్యక్తులు కుటుంబ సభ్యుల పేరిట కోట్లాది రూపాయల విలువైన భూములను దోచేసిన సంగతి తెలిసిందే. దీనిపై సిపిఐ నాయకులు ఆర్డీవో కార్యాలయాన్ని దిబ్బంధం చేయగా సదరు భూమిలో జరిగిన అవినీతి అక్రమాలపై చర్యలు తీసుకోవడంతో పాటు విచారించి అర్హులైన పేదలకు అందేలా చూస్తామని తహసిల్దార్ హామీ ఇచ్చారు. తాసిల్దార్ హామీలు సైతం ఖాతరు చేస్తూ యూనియన్ నాయకులు నిర్మాణాలు కొనసాగిస్తుండడంపై సిపిఐ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం తాసిల్దార్ని కలిసి జరుగుతున్న తీరు పట్ల అసంతృప్తిని వ్యక్తం



చేశారు. అధికారులు చెప్పిన నిర్మాణాలు కొనసాగిస్తున్నారంటే మీ మధ్య లోపాయి కారి ఒప్పందం కుదిరినట్లు భావించాల్సి వస్తుందన్నారు. ఆక్రమించిన ప్లాట్లు ఇంటి నిర్మాణాలు ఆపకపోతే శుక్రవారం ఉదయం తహసిల్దార్ కార్యాలయాన్ని దిగ్బంధం చేయాల్సి వస్తుందని వారు తాసిల్దారును హెచ్చరించారు. ఇక్కడ జరుగుతున్న తథంగం చూస్తుంటే అక్రమార్కులకు అండదండ లభించడం వెనక భారీ ఎత్తున ముడుపులు మారాయని వారు ఆరోపించారు. అక్రమార్కులను గుర్తించి వారి పైన కేసులు పెట్టేవరకు వదిలిపెట్టే ప్రసక్తే ఉండదని వారు పేర్కొన్నారు. అనంతరం తాసిల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవి, సహాయ కార్యదర్శి రమణ చేనేత కార్మిక సంఘం జిల్ల అధ్యక్షులు లక్ష్మీనారాయణ వెంకటస్వామి, ప్లంబర్స్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు గోవిందరాజులు లక్ష్మీనారాయణ, అఖిలభారత యువజన సమైక్య సకల రాజ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన మొల్ల జయంతి వేడుకలు

**ధర్మవరం** : పట్టణంలో ఆర్ అండ్ బి బంగ్లాలో ఆతుకూరి మొల్ల జయంతి వేడుకలను కుమ్మర కులస్తుల అధ్యక్షులు రాఘవేంద్ర ప్రజాపతి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.





ముఖ్యఅతిథిగా ధర్మవరం నియోజకవర్గ ఎన్ డి ఏ కార్యాలయ మంత్రి ఇన్చార్జ్ హరీష్ బాబు, కుమ్మర కుల బాంధవులు తదితరులు చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మవరంలో కుల బాంధవుల సమక్షంలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని, గొప్ప తెలుగు కవయిత్రి, సాధువు మొల్లమాంబాను గౌరవించడం జరుగుతోందని తెలిపారు. వారు కవయిత్రి గానే కాకుండా పురుషుల ఆధిపత్యములో ఉన్న కాలంలో అడ్డంకులను ఛేదించిన గొప్ప మహిళ గా కూడా ఒక మార్గదర్శకురాలు అని వారు కొనియాడారు. అంతేకాకుండా ఆమె ప్రజల భాష అయిన తెలుగులో రాయడానికి ఎంచుకొని అత్యంత ప్రసిద్ధి రచన మొల్ల రామాయణం, రాముడి కథను సరళంగా ఆధ్యాత్మిక పద్ధతిలో వివరించే ఒక కళాఖండము అని తెలిపారు. ఆమె రచనలు తరతరాలకు స్ఫూర్తిని ఇస్తూనే ఉన్నాయని, భక్తి, జ్ఞానం, పట్టుదల, ఏ అడ్డంకి నైనా అధిగమించగలరని అవి మనకు బోధిస్తున్నాయని తెలిపారు. ఆమె చేసినట్లుగా విద్య, జ్ఞానాన్ని అందరికీ అందుబాటులో తీసుకురావడానికి మనమందరం కృషి చేయాలని వారు పులుపునిచ్చారు. మొల్ల కుమ్మరి కులంలో పుట్టడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమ్మర కుల సంఘం ఉపాధ్యక్షులు మహేశ్ ప్రజాపతి, కార్యదర్శి రంగనాథ్, ప్రచార కార్యదర్శి రాప్తాడు దామోదర, కోశాధికారి కానీండ్ల రాజు, కుమ్మర కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కృషి: సబ్ కలెక్టర్

**వేములపల్లి** : ఆమనగల్లు గ్రామంలో బుధవారం శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి జాతరను మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ప్రారంభించి మాట్లాడారు. ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంద న్నారు. దేవాలయ భూములు సర్వే నిర్వహించి మ్యాప్ తయారు చేస్తామన్నారు. జాతరను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. ఆలయ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు, వేములపల్లి తాసిల్దార్ పుష్పలత, మాడుగులపల్లి తాసిల్దార్ సురేష్, మిర్యాలగూడ రూరల్ సిఐ ప్రసాద్, ఎస్సై వెంకటేశ్వర్లు, దేవాలయ ఈవో మృత్యుంజయ శాస్త్రి, దేవాలయ ధర్మకర్తలు పాల్గొన్నారు.




### ప్రతి వ్యక్తి మూత్రపిండాల విషయంలో జాగ్రత్తలు

# తప్పనిసరిగా తీసుకోవాలి

**ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ సభ్యులు రిటైర్డ్ జిల్లా అందత్వ నివారణ అధికారి డాక్టర్ సంకారపు నర్సిములు**

**ధర్మవరం** : ధర్మవరం ప్రతి వ్యక్తి మూత్రపిండాల (కిడ్నీ) విషయంలో తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకొని చక్కటి ఆరోగ్యం పొందాలని రిటైర్డ్ జిల్లా అందత్వ నివారణ అధికారి, ప్రభుత్వ



ఆసుపత్రి కమిటీ సభ్యులు డాక్టర్ సంకారపు నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని పోతుకుంట రోడ్డులో గల నూతన ప్రభుత్వ ఆసుపత్రిలోని డయాలసిస్ సెంటర్లో ప్రపంచ కిడ్నీ డే సందర్భంగా సందర్శించారు. వీరి వెంట ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ మాధవి కూడా ఉన్నారు. అనంతరం అక్కడ డయాలసిస్ జరుగుతున్న పనులను వారు పరిశీలించారు. ఈ డయాలసిస్ కేంద్రంలో 22 మంది డయాలసిస్ చికిత్స పొందుతున్న రోగులను వారు ఆరోగ్య విషయంపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్ నరసింహులు మాట్లాడుతూ బిపి షుగర్ వ్యాధిగ్రస్తులకే మూత్రపిండాల వ్యాధి అధికంగా వస్తుందని, ఈ రోగులకు రక్తనాళాలు దెబ్బ దెబ్బతిని మూత్రపిండాల ద్వారా వడపోత చేసిన తర్వాత శక్తిని తగ్గిస్తాయని తెలిపారు. మలినాలు రక్తములో ఉండటం వలన మూత్రపిండాలు పనిచేయవు అని తెలిపారు. వ్యాధి బాధితులు సక్రమ వైద్య చికిత్స అందుకొని అదుపులో ఉంచుకుంటే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని తెలిపారు. ధర్మవరంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఇటువంటి డయాలసిస్ కేంద్రాన్ని నియోజకవర్గ ప్రజలకు ధర్మారం ఎమ్మెల్యే, ఆరోగ్య వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఏర్పాటు చేయడం హర్షనీయమని, ప్రజలు కూడా ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా ప్రజలు కాళ్లు ఒళ్ళు నొప్పులు ఉన్నప్పుడు అధికంగా మాత్రలను వాడరాదని, అలా వాడినప్పుడే కిడ్నీలు దెబ్బ తినే అవకాశం ఉంటుందని తెలిపారు, అంతేకాకుండా సిగరెట్టు త్రాగడం కూడా కిడ్నీ దెబ్బ తినే అవకాశం ఉంటుందని తెలిపారు. మానవ శరీరంలో కిడ్నీ అనేది ఒక ముఖ్యమైన భాగము అని తెలిపారు. మానవ శరీరంలో ఉత్పన్నమైన మలినాలను రక్తము ద్వారా మూత్రపిండములోకి చేరి వడగట్టపడుతుంది తదుపరి బయటికి వేరే రూపంలో పంపబడుతుందని తెలిపారు. తద్వారాన్ని రక్తం శుభ్రపడుతుందని తెలిపారు. కిడ్నీ పని విధానం సరిగా లేకపోతే వివిధ అనారోగ్యాలు వస్తాయి అని తెలిపారు. కిడ్నీలు దెబ్బతిన్నప్పుడు నీరసము, బలహీనము, శరీరం ఉబ్బడం లాంటివి కిడ్నీ వ్యాధి లక్షణాలు అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డయాలసిస్ సిబ్బంది పాల్గొన్నారు.

### అశోక్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో

# ఉచిత మెగా వైద్య శిబిరం

**తాళ్ళపూడి** : మండలంలో ఉన్న ప్రక్కిలంక గ్రామంలో నూతనముగా నిర్మించిన అశోక మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో 16/03/2025 అనగా ఆదివారం నాడు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత మెగా వైద్యం శిబిరాన్ని ఏర్పాటు




చేయడం జరిగిందని అశోక్ హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్ అశోక్ కుమార్ తెలిపారు ఈ సందర్భంగా థైరాయిడ్ పరీక్ష (హార్మోన్లకు సంబంధించిన), బి ఎం డి పరీక్ష (ఎముకల సాంద్రత పరీక్ష ), షుగరు , ఎక్సరే, హిమోగ్లోబిన్( రక్త శాతం), న్యూరోపతి పరీక్ష ( కాళు తిమ్మిర్లు , మంటలు), మరియు జనరల్ మెడిసిన్ ఆర్థోపెడిక్స్ మొదలగు తదితర సేవలను ఉచితంగా చూడబడునని తెలిపారు ఈ వైద్య శిబిరం నందు 2500/- రూపాయల విలువ చేసే వైద్య పరీక్షలను పూర్తిగా ఉచితంగా నిర్వహించబడునని యాజమాన్యం తెలిపారు .

# జనసేన జయకేతనం రేపే ఆవిర్భావ భారీ సభ

**కాకినాడ** : ఈ నెల 14న శుక్రవారం జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ సభకు జయకేతనం అని పార్టీ అధినేత పవన్ కల్యాణ్ నామకరణం చేశారు. ఈ విషయాన్ని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్ బుధవారం కాకినాడలోని జనసేన కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి వెల్లడించారు. పిఠాపురంలోని చిత్రాడ గ్రామం వద్ద జనసేన పార్టీ నిర్వహిస్తున్న జయకేతనం సభ రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందని నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఈ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి జనసైనికులు, వీర మహిళలు తరలిరానున్నారని ఇంకా ఇతర రాష్ట్రాల నుంచి కూడా జనసైనికులు, ముఖ్యంగా తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల నుంచి సైతం పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారని ఆయన పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జరిగే ఈ సభ స్థానిక చరిత్ర, సంస్కృతికి అద్దం పట్టేలా ఉంటుందని మనోహర్ తెలిపారు. ఈ ప్రాంతానికి విశేష సేవలందించిన మహానుభావులను స్మరించుకునే విధంగా మూడు ముఖద్వారాలకు వారి పేర్లు పెట్టామన్నారు. తొలి ద్వారానికి పిఠాపురం మహారాజు శ్రీ రాజా సూర్యరావు బహదూర్ పేరు పెట్టామని తెలిపారు.



ఆయన విద్యాభివృద్ధికి, సేవా కార్యక్రమాలకు ఎనలేని కృషి చేశారని వివరించారు. రెండవ ద్వారానికి రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులకు సహాయం చేసిన డొక్కా సీతమ్మ పేరు పెట్టామని వెల్లడించారు. ఇక మూడవ ద్వారానికి విద్యాసంస్థలు స్థాపించి చరిత్ర సృష్టించిన మల్లాది సత్యలింగం నాయకర్ పేరు పెడతామన్నారు. ఈ ముగ్గురు మహానుభావులు ఆయా ప్రాంతాలకు చేసిన సేవలను స్మరించుకుంటూ వారి స్ఫూర్తిని భావితరాలకు అందించే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు మనోహర్ పేర్కొన్నారు. భారతదేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రజలు జనసేనకు అఖండ విజయాన్ని అందించారని మనోహర్ అన్నారు. పోటీ చేసిన ప్రతి స్థానంలో జనసేన విజయం సాధించిందని ఇది జనసైనికులు, వీర మహిళలు, నాయకుల నిస్వార్థ సేవలకు ఫలితమని ఆయన కొనియాడారు. మార్చి 14న జరిగే ఈ సభలో సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఉంటాయని వివరించారు. అనంతరం జయకేతనం పోస్టర్ ఆవిష్కరణ ఉంటుందని కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ అధ్యక్షుడు తోట సుధీర్, ఎమ్మెల్సీ పి హరి ప్రసాద్, ఎమ్మెల్యేలు పంతం వెంకటేశ్వరరావు (నానాజీ), బత్తుల బలరామకృష్ణ, గిడ్డి సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, జన సైనికులు, నాయకులు పాల్గొన్నారు.

పల్లె సాక్షి

శనివారం 15 మార్చి, 2025

# జిల్లా ఎస్పీ ప్రత్యేక చొరవ

**మతిస్థిమితం లేని ఓ మహిళ ను రక్షించిన హిందూపురం పోలీసులు..**

**వెస్ట్ బెంగాల్ కు చెందిన మహిళ ప్రాణాలు కాపాడి భర్త చెంతకు చేర్చిన వైనం..**

**హిందూపురం (పల్లె సాక్షి న్యూస్)** వెస్ట్ బెంగాల్ ప్రాంతానికి చెందిన ఓ మతిస్థిమితం లేని మహిళ ను హిందూపురం పోలీసులు కాపాడి ఆమె భర్త చెంతకు చేర్చిన వైనం చోటు



చేసుకుంది. ఆమె వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.వెస్ట్ బెంగాల్ ప్రాంతానికి చెందిన పూజిత మతి స్థిమితం లేక ఇంటి నుండి వచ్చి భువనేశ్వర్ ట్రైన్ ఎక్కి బెంగళూరు వైపు వచ్చింది. అయితే ట్రైన్ కంపార్ట్మెంట్లో పక్కనే ఉన్న బెంగళూరుకు చెందిన వారి సెల్ ఫోన్ తీసుకొని వారి బంధువులతో ఫోన్లో మాట్లాడారు. అయితే పూజిత హిందూపూర్ రైల్వే స్టేషన్ లో దిగి వెళ్లిపోయినదని , పూజిత భర్తకు ఫోన్ లో తెలపగా, వెంటనే పూజిత భర్త సుమన్ రాయ్ వెస్ట్ బెంగాల్ ఎస్పీదృష్టికి తీసుకెళ్లారు. వెంటనే వెస్ట్ బెంగాల్ ఎస్. పి. శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న కు ఫోన్ ద్వారా సమాచారాన్ని చేరవేశారు. వెంటనే స్పందించిన జిల్లా ఎస్పీ పోలీసుల బృందాలని రంగం లోకి దింపారు డిఎస్పీ కె.వి మహేష్ నేతృత్వంలో వెంటనే రంగంలోకి దిగిన టూ టౌన్, సిఐ కరీం,వన్ టౌన్ ఎస్ఐ శ్రీధర్ తన సిబ్బందితో మహిళను ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. హిందూపూర్ రైల్వే ట్రాక్ సమీపంలో ఓ మహిళ ఉన్నట్లు అక్కడ కొందరు పోలీసులకు సమాచారం ఇచ్చారు వెంటనే ఆ ప్రాంతానికి పోలీసులు చేరుకొని మహిళను సురక్షితంగా కాపాడి వెంటనే పోలీస్ స్టేషన్ కి తీసుకువచ్చారు. ఈ విషయాన్ని భర్త సుమన్ రాయికి ఫోన్ ద్వారా తెలియజేశా వెస్ట్ బెంగాల్ నుండి హుటాహుటిన పోలీస్ స్టేషన్ వచ్చిన భర్త సుమన్ రాయ్ కి ఆమెను అప్పగించారు. జిల్లా ఎస్పీ శ్రీమతి వీ రత్న తీసుకున్న చొరవ తో హిందూపురం టూ టౌన్ సిఐ కరీం, ఎస్ఐ శ్రీధర్ ,పోలీస్ సిబ్బంది తమ భార్యని ప్రాణాలతో సురక్షితంగా అప్పజెప్పినందుకు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. మహిళను సురక్షితంగా కాపాడి కుటుంబ సభ్యులకు అప్పజెప్పిన హిందూపురం పోలీసులను జిల్లా ఎస్పీ అభినందించారు.

## నేడు అంతర్జాతీయ వినియోగదారుల

# రక్షణ దినోత్సవం

**ప్రతి ఒక్కరూ వినియోగదారుల రక్షణ చట్టం, 2019 పై అవగాహన కలిగి ఉండాలి.**

**రాష్ట్ర వినియోగదారుల సన్నాళ్ల సమాఖ్య ప్రధాన కార్యదర్శి . జి సురేష్ కుమార్.**

**పుట్టపర్తి (పల్లె సాక్షి న్యూస్)** అంతర్జాతీయ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకుని ప్రపంచవ్యాప్తంగా మార్చి 15వ తేదీ ప్రపంచ వినియోగదారుల



దినోత్సవాన్ని జరుపుకుంటున్నందున ప్రతి ఒక్కరూ వినియోగదారుల రక్షణ చట్టంపై అవగాహన ఉండాలని తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రతి ఒక్కరు ఏదో ఒక వస్తువు కొనుగోలు చేయడం, సేవలను ఉపయోగించుకోవటం సహజం. నాణ్యత లేని ఉత్పత్తులు, తప్పుడు ప్రకటనలు, అధిక ధరలు, సరైన సేవలు అందకపోవడం వంటి సమస్యల నుంచి పరిహారం కోసం వినియోగదా రులకు వినియోగదారుల రక్షణ చట్టం 2019 అమలులో ఉంది. వినియోగదారుడికి ఉన్న హక్కులు : సురక్షితమైన ఉత్పత్తులు %డ% సేవలు పొందే హక్కు న్యాయమైన ధరకు వస్తువులు %డ% సేవలు పొందే హక్కుబీతప్పుడు ప్రకటనల %డ% మోసాల నుండి రక్షణ హక్కుబీ సమస్యలు ఎదురైతే, న్యాయపరమైన పరిష్కారం పొందే హక్కు నష్టం వాటిల్లితే నష్టపరిహారం పొందే హక్కు ఈ చట్టం లో మారుతున్న కాలానికి, సాంకేతిక సౌలభ్యాలకు అనుగుణంగా ఈ కామర్స్ ,ఆన్లైన్ వ్యాపారంపై నియంత్రణ ఈ చట్టం లో వుంది. ఇప్పటికే చాలా మంది ఆన్‌లైన్ సేవలను ఉపయోగిస్తున్నారు. ఆన్‌లైన్ షాపింగ్ కూడా ఈ చట్ట పరిధిలో ఉంటుంది. తప్పుడు ప్రకటనలు ఇచ్చే కంపెనీలకు జరిమానా %డ% శిక్ష తో తప్పుడు ప్రకటనల లో కనిపించే సెలబ్రిటీల పై కూడా చర్యలున్నాయి.1 కోటి రూపాయల లోపు కేసులు జిల్లా కమిషన్ ఎదుట, 1 కోటి రూపాయలు నుండి 10 కోట్ల మధ్య కేసులు రాష్ట్ర కమిషన్ ఎదుట , 10 కోట్ల రూపాయలు పైబడిన కేసులు జాతీయ కమిషన్ ఎదుట దాఖలు చేయవచ్చు. ఇక మీదట, వినియోగదారులు ఆన్‌లైన్‌లోనే ఫిర్యాదు నమోదు చేసే వెసులుబాటు ఉంది. నాణ్యత లేని ఉత్పత్తులపై తయారీదారులు, విక్రయదారులు, సేవాదారులు అందరూ బాధ్యత వహించాలి.వినియోగదారుడికి నష్టపరిహారం చెల్లించాలి. రెండు సంవత్సరాల కాల పరిమితికి లోబడి కమిషన్ ఎదుట ఫిర్యాదులు దాఖలు చేయవచ్చు. వినియోగదారులలో చైతన్యం రావాలి. అప్పుడే వినియోగదారుల రక్షణ చట్టం యొక్క లక్ష్యం నెరవేరుతుంది.

## పదవ తరగతి పరీక్షల ఏర్పాట్లపై

# నేడు సమీక్ష సమావేశం

**జిల్లా విద్యాశాఖ అధికారి క్రిష్టప్ప**

**కొత్తచెరువు, (పల్లె సాక్షి న్యూస్)** ఈనెల 17వ తేదీ నుంచి 10వ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో శ్రీ సత్య సాయి జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సంబంధిత విద్యాశాఖ అధికారులతో నేడు జిల్లా విద్యాశాఖ అధికారి సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నారు. పదవ తరగతి పరీక్ష లకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులతో డీఈవో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం మూడు గంటలకు సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు డీఈఓ కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేశారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేంద్ర ప్రభుత్వ ప్యాకేజీ మోస పూరితం

**స్టీల్ ప్లాంట్కు గనులు, నిర్వహణ నిధులు కేటాయించాలి...సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి ఓబులు**

**అనంతపురం :(పల్లె సాక్షి న్యూస్)** మార్చి14న రాష్ట్రవ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా అనంతపురం జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి ఓబులు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ను పరిరక్షిస్తామని బీజేపీ, టీడీపీ, జనసేనలు ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు వాగ్దానం చేశాయి. ఎన్నికల ప్రణాళికలో కూడా ప్రకటించారు. కానీ కేంద్ర స్టీల్ మంత్రి కుమారస్వామి, సహాయ మంత్రి శ్రీనివాస వర్మ



ఇరువురు జనవరి 29న విశాఖ స్టీల్ ప్లాంట్ను సందర్శించి ప్యాకేజీ ప్రకటించారు. కానీ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్యాకేజీ నిధులు మాత్రం కేవలం ఉన్న అప్పులు తీర్చడానికి మాత్రమే ఉపయోగించాలని, స్టీల్ ప్లాంట్ కార్మికుల జీతాలకు గానీ, ముడిసరుకు కొనడానికి గానీ, ప్లాంట్ నడపటానికి కావాల్సిన పరికరాలు కొనడానికి ఉపయోగించరాదని ప్రకటించారు. అంటే కేటాయించిన ప్యాకేజీ ద్వారా ఉన్న అప్పులు తీర్చి ప్రైవేట్ వారికి అప్పులు లేని ప్లాంట్ను ధారాదత్తం చేయాలనే కుట్ర తప్ప ప్లాంట్ పునరుద్ధరణకు గానీ, నడవడానికి గానీ తోడ్పడదు.విశాఖ స్టీలు సెయిల్ లో విలీనం చేయడం సాధ్యం కాదని స్టీల్ మంత్రి శ్రీనివాస వర్మ ప్రకటించడం అన్యాయం. విశాఖ స్టీల్ ప్లాంట్ మూడో బ్లాస్ ఫెర్నెష్ ఆగస్టు 2025 నుండి నడిపిస్తామని చెప్పడం అతిశయోక్తి, ప్లాంట్ నడవాలంటే కనీసం కార్మికులకు చట్టబద్ధంగా జీతాలు చెల్లించాలి. ఉత్పత్తికి కావాల్సిన ముడిసరుకును కొనకుండా ప్లాంట్ నడుస్తుందా? మోసపూరితంగా ప్యాకేజీ ప్రకటించి రాష్ట్ర ప్రజలను, కార్మికులను మభ్య పెడుతున్నారు. కావాలనే కేంద్ర ప్రభుత్వం ఈ తప్పుడు నిర్ణయం చేసింది. రాష్ట్రంలోని ముడి ఇనుప ఖనిజాన్ని విశాఖ స్టీల్ ప్లాంట్కు కేటాయించే బాధ్యత ముఖ్యమంత్రి గారిదే. ప్లాంట్ నడపడానికి అవసరమైన నిధులు కేంద్రం నుండి తీసుకురావాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే. కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి నిరసనగా, ప్లాంట్కు గనులు కేటాయించాలని. అమలుకు ప్రజలు, ఉద్యోగ, కార్మిక, కర్షక సంఘాలన్నీ ఉద్యమం చేయాలని కోరారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రధాన సమస్య సొంత గనులు లేకపోవడం. నాణ్యమైన స్టీల్ ఉత్పత్తి చేస్తున్న ప్లాంట్ కు సొంత గనులు ఎందుకివ్వరు అని ప్రశ్నించారు. సొంత గనులు ఉన్న ప్లాంటుకు టన్ను రూ. వెయ్యిలోపు ముడి ఇనుప ఖనిజం దొరుకుతుంది. కానీ విశాఖ స్టీల్ ప్లాంట్ మార్కెట్లో ఒక టన్ను రూ. 6 వేల నుండి రూ. 8 వేల వరకు కొనాల్సివస్తున్నది. ఈ భారం ప్లాంట్ను కుంగదీస్తుంది. దీనికి కారణం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే. ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి విశాఖ స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్లాంట్ నిర్మాణమే జరగని కార్పొరేట్ కంపెనీ అయిన ఆర్సిలార్ మిట్టల్కు గనులు ఇవ్వాలని కోరడం రాష్ట్ర ప్రజలను వంచించడమే. 32 మంది పోరాట వీరులు ప్రాణ త్యాగంతో ఏర్పడిన స్టీల్ ప్లాంట్ కాపాడుకునే బాధ్యత ప్రజలదే. గత నాలుగు సంవత్సరాలుగా కార్మికులు, ప్రజలు పోరాటం వల్లనే విశాఖ స్టీల్ ప్లాంట్ నేటికీ ఒక్క శాతం కూడా ప్రైవేట్ కాకుండా నిలువరించారు. అదే స్ఫూర్తి ప్రదర్శిద్దాం. విశాఖ స్టీల్ ప్లాంట్ను కాపాడుకుందాం. విభజన హామీల ప్రకారం కడపలో ప్రభుత్వ స్టీల్ ప్లాంట్ నిర్మించాల్సిందే. అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సిఐటియు నగర నాయకులు వెంకటనారాయణ ,ముత్తుజ, మున్సిపల్ యూనియన్ నాయకులు ఎర్రి స్వామి ,తిరుమలేష్ , లక్ష్మీ నరసమ్మ,, పెద్దక్క రాఘవేంద్ర, లక్ష్మీనా రాయణ ,పెన్నా ,నల్లప్ప, ఆటో యూనియన్ నాయకులు ఆదినారాయణ, గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల, జూనియర్ ఇంటర్‌కు

# దరఖాస్తు స్వీకరణ

**పుట్టపర్తి రూరల్:(పల్లె సాక్షి న్యూస్)** పుట్టపర్తి మండల పరిధిలోని జగరాజుపల్లి ఆదర్శ పాఠశాలలు ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశం కొరకు దరఖాస్తులు స్వీకరించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ సురేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. 2025 -26 విద్యా సంవత్సరం ఇంటర్ ప్రవేశం కొరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, ఎంపీసీ ,బైపీసీ ,ఎంఈసి, సిఇసి, గ్రూపుల నందు ఉచిత విద్య పొందుగోరు ,విద్యార్థులు దరఖాస్తులు వేసుకోవాలని బోధన ఆంగ్ల మాధ్యమంలో ఉంటుందని, ఈనెల 17 నుండి మే 22వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవొచ్చునని, దరఖాస్తు రుసుము ఓసి ,బీసీలు మరియు ఈడబ్ల్యూఎస్ కు 200 రూపాయలు, ఎస్సీ ఎస్టీలకు 150 రూపాయలు, ఏదేని ప్రభుత్వ గుర్తింపు కలిగిన పాఠశాలలో పదవ తరగతి ఉత్తీర్ణతై ఉండాలని తెలిపారు.

### తూనికల కొలతల పై రెండు రోజులు...

## శిక్షణ తరగతులకు సతీష్ బాబు ఎంపిక..

**అనంతపురం : (పల్లె సాక్షి న్యూస్)** కేంద్ర ప్రభుత్వం దేశంలోనే వివిధ రాష్ట్రాలకు చెందిన ఉన్నతాధికారులకు మరియు వినియోగదారుల సంఘాల ప్రతినిధులకు జార?ండ్



రాష్ట్రంలోని రాంచీలో తూనికల కొలతల పై రెండు రోజులపాటు శిక్షణ తరగతులను నిర్వహిస్తోంది. ఈ రెండు రోజుల శిక్షణా తరగతులకు అనంతపురం జిల్లా నుంచి సీనియర్ జర్నలిస్టు మరియు అనంతపురం జిల్లా వినియోగదారుల సేవా సంఘం అధ్యక్షులు బి సతీష్ బాబు ఎంపికయ్యారు. కేంద్ర ప్రభుత్వం చే నిర్వహిస్తున్న ఈ శిక్షణ తరగతులకు దేశంలోని ప్రతి రాష్ట్రం నుండి వినియోగదారుల సేవా సంఘాలకు చెందిన ముగ్గురు ప్రతినిధులను ఎంపిక చేసి వారికి ఆధునిక టెక్నాలజీలో తూనికల కొత్తల శాఖపై శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం చే గుర్తింపు పొందిన కన్స్యూమర్ కాన్ఫడ రేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కు జాతీయ కార్యదర్శిగా మరియు అనంతపురం జిల్లా వినియోగదారుల సేవా సంఘానికి అధ్యక్షులుగా ఉండి వినియోగదారులను గత రెండు శతాబ్దాలకు పైగా కృషి చేస్తున్న భూపాలం సతీష్ బాబు ను గుర్తించి మార్చి 19,20వ తేదీలలో ఈ శిక్షణ తరగతులకు హాజర అవ్వాలని ఆహ్వానం అందింది. ఈ సందర్భంగా బి సతీష్ బాబు మాట్లాడుతూ ఈ ఆర్థిక శిక్షణ తరగతుల వల్ల సమాజంలో తూనికలు మరియు కొలతల్లో జరుగుతున్న మోసాలపై మరింత అవగాహన కల్పించుకోవచ్చుని తద్వారా వినియోగదారులను మరింత చైతన్యవంతం చేయవచ్చని పేర్కొన్నారు. జార?ండ్ రాష్ట్రంలోని రాంచీలో రెండు రోజులపాటు జరిగే శిక్షణ తరగతులకు ఎంపిక చేసిన కన్స్యూమర్ కనపడేషన్ ఆఫ్ ఇండియా జాతీయ ఫౌండర్ కన్వీనర్ అయిన డాక్టర్ అనంతశర్మకు తన కృతజ్ఞతలు తెలియజేశారు ఈ శిక్షణ అనంతరం తాను మరింతగా వినియోగదారులను చైతన్యవంతం చేయగలనని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

### 3దశాబ్దాల సమస్యకు పరిష్కారం చూపేలా

# అడుగులు వేశారు

**ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారికి కృతజ్ఞతలు తెలిపిన రాజీవ్ కాలనీ టిడిపి నాయకులు**


**ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అసెంబ్లీలో డంపింగ్ యార్డ్ సమస్యపై**

**ప్రస్తావించడంపై రాజీవ్ కాలనీ వాసుల హర్షం**

**అర్బన్ టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారిని కలిసిన రాజీవ్ కాలనీ నాయకులు**

**గతంలో ఏ నాయకుడు ఇంత చొరవ తీసుకోలేదని ప్రశంసించిన రాజీవ్ కాలనీ పంచాయితి టిడిపి నాయకులు**

**అనంతపురం (పల్లె సాక్షి న్యూస్)** అనంతపురం గత 3దశాబ్దాలుగా డంపింగ్ యార్డ్ సమస్యతో ఇబ్బందులు పడుతున్న సమయంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు



శాశ్వత పరిష్కారం చూపించే దిశగా అడుగులు వేశారని రాజీవ్ కాలనీ టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో డంపింగ్ యార్డ్ సమస్యను ప్రస్తావించడంపై నేడు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ను టిడిపి కార్యాలయంలో కలిసి రాజీవ్ కాలనీ టిడిపి నాయకులు, కార్యకర్తలు కృతజ్ఞతలు తెలియజేశారు. అక్టోబర్ 2 లోపల డంపింగ్ యార్డ్ ని క్లియర్ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు రాజివ్ కాలనీ వాసులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. మరోవైపు యార్డును అక్కడి నుంచి నగరానికి దూరంగా తరలించేందుకు స్థలం కేటాయించాలని వారు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ను కోరారు. ఖచ్చితంగా డంపింగ్ యార్డ్ ను వేరే చోటికి తరలిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వారికి హామీ ఇచ్చారు. దీనిపై రాజీవ్ కాలనీ టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజీవ్ కాలనీ టిడిపి నాయకులు మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా ఈ సమస్యతో వేలాదిమంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అయితే ఎవరు దీనికి పరిష్కారం చూపలేదన్నారు. ఎన్నికల ముందు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ డంపింగ్ తరలిస్తామని హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన రోజు నుంచి ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఇప్పుడు అసెంబ్లీలో కూడా ఈ సమస్యను ప్రస్తావించడంతో పాటు శాశ్వత పరిష్కారానికి అడుగులు పడ్డాయన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు ఇచ్చిన మాట నెరవేర్చే నాయకుడని ఈ సందర్భంగా టిడిపి నాయకులు అన్నారు. డంపింగ్ యార్డ్ ను తరలించే ప్రక్రియ వేగవంతం చేయాలని ఎమ్మెల్యేకు వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ కాలనీ టిడిపి నాయకులు డాక్టర్ హరి, దాదాపీర్, శోభ, సాదిక్, బాబు, ధనమూర్తి, మహబూబ్, నారాయణస్వామి, శివ, రమణ, రహీమ్, సావిత్రమ్మ, డిష్ గోపాల్ రాజీవ్ కాలని పంచాయితి టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆటోడ్రైవర్ బోయ శివకు వ్యాపారస్థుల ఆర్థిక చేయూత

**ప్రభుత్వం బోయ శివను ఆదుకోవాలంటున్న ఎమ్మార్పీఎస్ సాకే ఓబులేసు**

**పామిడి (పల్లె సాక్షి న్యూస్ )** పట్టణంలోని ఓ వైద్యుడి వైద్యం వికటించి ఇంటికే పరిమితమైన ఆటోడ్రైవర్ బోయ శివకు శుక్రవారం వాసవి రెడీమేడ్ బట్టల వ్యాపారస్థులు నారాయణశెట్టి వారి కుమారుడు నరేష్ ఆర్థికంగా చేయూతను అందించారు. ఈమేరకు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి, వైసీపీ నాయకులు సాకే ఓబులేసు, జై భీమ్ రామాంజనేయులుతో కలిసి దత్తాత్రేయ దేవాలయం సమీపంలోని బోయ శివ ఇంటికెళ్ళి ఆయనను పరామర్శించిన వాసవి రెడీమేడ్ బట్టల వ్యాపారస్థులు నారాయణశెట్టి వారి కుమారుడు నరేష్ నిత్యవసర సరుకులు రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేస్తూ ఆందోళన చెందకుండా ధైర్యంగా ఉండాలని అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆటోను నడుపుకుంటూ బార్య పిల్లలను పోషించుకుంటున్నానని ఈక్రమంలో జ్వరంతో ఓ వైద్యుడిని సంప్రదించి వైద్యసేవలను పొందగా ఆ వైద్యం



వికటించి శరీరం ఇన్ఫెక్షన్తై ఎడమకాలు పూర్తి డ్యామేజ్ కావటంతో కొన్ని నెలల నుండి మంచానికే పరిమితమై రూ.10 లక్షలు అప్పు చేశానని దీంతో కుటుంబ పోషణ భారమైందని బోయ శివ ఆవేదన వ్యక్తం చేశారు. మానవతా దృక్పథంతో నిత్యవసర సరుకులు రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేసిన వాసవి రెడీమేడ్ బట్టల వ్యాపారస్థులు నారాయణశెట్టి వారి కుమారుడు నరేష్ కు కృతజ్ఞతలు అంటూ నాకు నా కుటుంభానికి అండగా ఉంటూ ప్రాణదాతలుగా నిలిచిన ఎమ్మార్పీఎస్ సాకే ఓబులేసు, జై భీమ్ రామాంజనేయులుకు మేమంతా రుణపడి ఉంటామని బోయ శివ వెల్లడించారు. బోయ శివ కుటుంబాన్ని ఆదుకోవాలని ఇప్పటికే జిల్లా కలెక్టర్ ద్వార ప్రభుత్వానికి విన్నవించటం జరిగిందని ఇదేక్ర మంలో మానవతావాదులు ముందుకొచ్చి ఆ నిరుపేద కుటుంబాన్ని ఆదుకుంటూ అండగా నిలవాలని ఎమ్మార్పీఎస్ సాకే ఓబులేసు, జై భీమ్ రామాంజనేయులు కోరారు.

## పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

**మండల విద్యాశాఖ అధికారులు**

**గోరంట్ల :** మండలంలోని పరీక్షా కేంద్రాల లో పదవ తరగతి రాసేటటువంటి విద్యార్థులకు ఐదు సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారులు కే. జాన్ రెడ్డప్ప, కే గోపాల్ లు తెలిపారు, జిల్లా పరిషత్ బాలుర హై స్కూల్, మరియు శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్, ఏ బి సెంటర్లు శ్రీ వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్, జిల్లా పరిషత్ ఉర్దూ హై స్కూల్ పాఠశాలలను కేంద్రాలుగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, గోరంట మండల వ్యాప్తంగా ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యాసంస్థలలో చదువుతున్నటువంటి విద్యార్థులు సుమారు 1170 మంది ఈ పరీక్షలకు హాజరవుతున్నారన్నారు, అలాగే పైన తెలిపిన ఐదు పరీక్ష కేంద్రాలకు 67 మంది నీ ఇన్విజిలేటర్ గా మరియు ప్రతి సెంటర్కు చీఫ్ సూపరింటిందేంట్ డిపార్ట్మెంటల్ అధికారులను నియమించడం జరిగిందన్నారు,అలాగే ప్రతి సెంటర్లో కూడా పరీక్షలు రాసేటటువంటి విద్యార్థిని విద్యార్థులకు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, ప్రతి గదికి లైట్లు ఫ్యాన్లు మరియు ఫర్నిచర్ ని కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, అలాగే తాగునీటి సమస్య కూడా లేకుండా ప్రతి సెంటర్లో కూడా తాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశామన్నారు, వైద్య అవసరాల నిమిత్తం పారామెడికల్ స్టాఫ్ ను కూడా నియమించడం జరిగిందన్నారు, అలాగే పోలీసువారి సహాయ సహకారాలతో పరీక్ష కేంద్రాల దగ్గర 144 సెక్షన్ అమలు అవుతుందన్నారు.అలాగే మండల వ్యాప్తంగా పరీక్ష జరిగే సమయాలలో అన్ని జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని జిరాక్స్ సెంటర్ల దుకాణాలకు నోటీసులు పంపడం జరిగిందన్నారు.కనుక పరీక్షలు ప్రశాంతంగా జరుగుతాయని విద్యార్థిని విద్యార్థులు సౌకర్యంగా పరీక్షలు రాయాలని మండల విద్యాశాఖ అధికారులు తెలియజేశారు.

## ఘనంగా ముగిసిన... తితిదే ధార్మిక కార్యక్రమాలు

**రుద్రవరం :** లోకహితమే మతం కావాలని, లోక హితాన్ని కాంక్షించని ఏ మతం కూడా సమాజానికి ఎటువంటి ఉపయోగం ఉండదని, అందుకే సనాతన ధర్మం ఏ కార్యక్రమం





మొదలు పెట్టినా లోకా సమస్తా సుఖినోభవంతు అనే ద్యేయ వాక్యంతో పనిచేస్తుందన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా, రుద్రవరం మండలం, చిన్నకంబలూరు గ్రామంలోని శ్రీ రామాలయం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు ప్రసంగించారు. వాసాపురం వేంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రధానార్చకులు వారణాసి గోపి శర్మ, మహిళలకు ఆచారాలు వ్యవహారాలు గురించి విపులీకరించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు పెనమడి వెంకట కృష్ణా రెడ్డి, హెచ్.వి. రమణారెడ్డి, దుత్తల శివారెడ్డి, గాజులపల్లి శ్రీనివాసులు, పాణ్యం కేశవరెడ్డి, మునగాల పుల్లారెడ్డి, జంగా భాస్కర రెడ్డి, ఎడవల్లి నాగేశ్వరరావు, నాగేశ్, తలారి వెంకట రమణ, చాకలి నాగయ్యతో టీచర్ నరసింహయ్య, అధ్యాపకులు గాయిత్రి, వై. ప్రసాద్, తో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ప్యాపిలి లో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ప్యాపిలి :** స్థానిక మండల కేంద్రమైన ప్యాపిలి బస్టాండ్ ఆవరణలో జనసేన పార్టీ 12 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జనసేన పార్టీ మండల అధ్యక్షులు క్రిష్టిపాడు చంద్ర




ఆధ్వర్యంలో శుక్రవారం జనసైనికులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ అధ్యక్షులు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్థాపించిన రాజకీయ పార్టీ జనసేన నేటితో 12వ వార్షికోత్సవ సందర్భంగా పార్టీ నాయకులు, అభిమానులు బాణ సంచాలు పేల్చి, కేక్ కట్ చేసి వేడుకలు చేసుకున్నారు. క్రిష్టిపాడు చంద్ర మాట్లాడుతూ పిఠాపురంలో జరగబోయే జనసేన జయకేతనం భారీ బహిరంగ సభలో ఉత్సవం జరుగుతుంది. అక్కడికి విచ్చేస్తున్న నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరికీ కృతజ్ఞతలు తెలియచేశారు. ప్రతి ఒక్కరు కూడా తమ ఇంటికి జాగ్రత్తగా చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జక్కల చెరువు సురేష్, జక్కల శ్రీను, సుధాకర్, రమేష్, వెంకటరమణ,రంగస్వామి, శేఖర్, ప్రసాద్, కళ్యాణ్ జనసైనికులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మి జయంతి పూజలు

**అమ్మవారికి పట్టుచీర, తామరమాల వితరణ చేసిన సర్పంచ్ శ్రీనివాసులు**

**వేంపల్లి :** శ్రీ లక్ష్మీ జయంతి పురస్కరించుకుని వేంపల్లెలోని శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం అనుసంధానంలో గల శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలోని శ్రీ లక్ష్మీదేవికి లక్ష్మీ జయంతి పూజ కార్యక్రమాలు నిర్వహించామని ఆలయ ఈఓ విశ్వనాథ



రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అచ్యుత్ నారాయణాచార్యుల నేతృత్వంలో ఉదయాన్నే పంచామృతాభిషేకం,శ్రీ సూక్త పారాయణ, అష్టదల పాద పద్మారాధనార్చన, నివేదాన అనంతరం తామరమాలలతో అలంకరించి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించారన్నారు.పౌర్ణమి సందర్భంగా వేద మంత్రోచ్చరణతో శ్రీ సత్యనారాయణ స్వామి సామూహికవ్రతం నిర్వ హించామన్నారు.ఇందులో భాగంగా వేంపల్లె మేజర్ పంచాయతీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, వైఎస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాచినేని వేణుగోపాల్ ఆలయంలోని లక్ష్మీదేవి అమ్మవారికి కర్ణాటక నుంచి తెప్పించిన రూ.16,000/-లు విలువ చేసే తామరమాలతో,రూ.11,000/-లు విలువ చేసే పట్టుచీరతో అలంకరించారని తెలిపారు. ఆయనకు ఆలయ అర్చకులు అర్చన,ప్రత్యేక దర్శనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశామన్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బద్వేలు నియోజకవర్గ ప్రజా సమస్యల పరిష్కారమే తమ ధ్యేయం

**నియోజకవర్గ టిడిపి యువ నాయకుడు చెరుకూరి రవి కుమార్**

**పోరుమామిళ్ళ: మార్చి 14 పల్లె సాక్షి** బద్వేలు టీడీపీ యువ నాయకులు చెరుకూరి రవి కుమార్ నాయుడు ఇటీవల బద్వేలు నియోజక వర్గంలోని ఏడు మండలాల్లో పేద బడుగు బలహీనర్గాలకు చెందిన ప్రజలు నుండి తమ సమస్యలు నెలల పాటు పరిష్కారం కావడం లేదన్న ఆవేదనలో ఉంటున్న పేద బడుగు బలహీనవర్గాల పేదలను, అనాదలను అదుకొని వారి అభ్యున్నతికి ప్రాధాన్యత ఇవ్వడం తో పాటు ప్రజా సమస్యలను గుర్తించి వారి అవసరాలను తీర్చడానికి ప్రణాళికా బద్ధంగా కృషి చేసేందుకు ఎల్లప్పుడు సిద్ధంగా ఉన్నానని



రవి కుమార్ నాయుడుపేర్కొన్నారు. ఇటీవల రాష్ట రాజదాని అమరావతిలోని సచివాలయం లోరాష్ట మంత్రి నారా లోకేష్ ను ఆయన ఛాంబర్లో ఇటీవల మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గంలో టిడిపి కార్యకర్తల పరిస్థితిని గమనించిన యువనాయకుడు పలు ప్రజా సమస్యల ను నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్ళారు. అలానే బద్వేల్ నియోజకవర్గం వ్యాప్తంగా చాల చోట్ల ప్రభుత్వ పాఠశాలలు, హాస్టల్స్, డిగ్రీ కళాశాల శిధిలావస్థలో ఉన్నాయని, వాటికి త్వరితగతిన నిధులు కేటాయించి, కొత్త భవనాలు మంజూరు చెయ్యాలని వినతి పత్రం సమర్పించానని . ఈ విషయం మంత్రి సానుకూలంగా స్పందించారని, త్వరలోనే బద్వేలు నియోజక వర్గంలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో చెరుకూరి రవి కుమార్ నాయుడు అభినందనలు. తెలియచేశారు. నియోజక వర్గంలో దళితులు, గిరిజనులు ఎదుర్కొంటున్న పలు రకాల సమస్య ల పై మౌలిక వసతులతో పాటు అణగారిన వర్గాలకు చెందిన పలు రకాల సమస్యలను ఎదుర్కొంటున్న విషయాల పై టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి,యువనేత ,మంత్రి నారా లోకేష్ బాబు దృష్టికి తీసుకెళ్లి బద్వేలు నియోజక వర్గం లోని అన్ని సమస్యలను గుర్తించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని రవి కుమార్ నాయుడు తెలిపారు

## మున్నెల్లి అంకాలమ్మ తిరుణాలకు పటిష్ట బందోబస్తు..

**బద్వేల్ రూరల్ సి ఐ నాగబూషణ్**

**పోరుమామిళ్ల, మార్చి 14 పల్లె సాక్షి** కడప జిల్లా బి కోడూరు మండలం మున్నెల్లి గ్రామంలో శుక్రవారం మరియు శనివారం జరిగే అంకాలమ్మ తిరుణాలకు సంబంధించి



బద్వేల్ రూరల్ సిఐ నాగభూషణ్ ఆద్వర్యంలో అట్లూరు ఎస్ ఐ రామకృష్ణ,%దీ%. కోడూరు ఎస్ ఐ రాజు మరియు పోలీస్ సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని సి ఐ తెలిపారు. తిరుణాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, అలాగే వాహనాల పార్కింగ్ సంబంధించి ఎటు వంటి ఇబ్బందులు తలెత్తకుండా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు.

## అమ్మవారికి కొబ్బరికాయల సమర్పణ

**శ్రీశైలం(దేవస్థానం):** చైత్రమాసంలో పౌర్ణమి తరువాత వచ్చే మంగళ లేదా శుక్రవారం రోజున (ఏ రోజుముందుగా వస్తే ఆ రోజు) శ్రీ భ్రమరాంబాదేవి అమ్మవారికి కుంభోత్సవం



జరపడం సంప్రదాయం ఈ సం వత్సరం ఏప్రిల్ 15న ఈ కుంభోత్సవం నిర్వహించ బడుతుంది. అమ్మవారికి సాత్త్వికబలి నిర్వహిం చేందుకు (కొబ్బరికాయ లు, గుమ్మడికాయలు, నిమ్మకాయలు, మొదలగునవి సమర్పించడం) ఈ కుంభోత్సవం జరిపించడం ఆనవాయితి. కుంభోత్సవం రోజున స్త్రీ వేషంలో ఉన్న పురుషుడు అమ్మవారికి కుంభహారతి సమర్పించడం ప్రధాన ఘట్టం కాగా ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసిన వెంటనే ప్రతి మంగళవారం మరియు శుక్రవారం రోజులలో అమ్మవారికి కొబ్బరికాయలను సమర్పించడం జరుగుతోంది.ఇందులో భాగంగా శుక్రవారం అమ్మవారికి కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి.ఈ కార్యక్రమంలో ముందుగా అమ్మవారి ఆలయ ప్రదక్షిణ మండపంలో కొబ్బరికాయలను రాశిగా పోసి పసుపు,కుంకుమలతో వాటికి పూజాదికాలు జరిపించడం జరిగింది. తరువాత అమ్మవారికి ఈ కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి.


## కన్నుల పండుగగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**పామిడి :** ప్రజా సమస్యలకే నిరంతరం పోరాడేందుకే జనసేన పార్టీ స్థాపించి నేటికీ 11 సంవత్సరాలు పూర్తి చేసుకుని 12వ సంవత్సరం అడుగుపెడుతున్నందున పామిడి పట్టణంలో



ఉన్నటువంటి పోలీస్ కాంప్లెక్స్ దగ్గర భగత్ సింగ్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేశారు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు ఆవిర్భావ దినోత్సవాన్ని వారం అంగరంగ వైభవంగా నిర్వహించారు అనంతరం జనసేన పార్టీ నాయకులు ఎక్కడ కూడా ఏమాత్రం వినకడుగు వేయకుండా అధికారంలో లేకపోయినా గత 11 సంవత్సరాలు పార్టీ కోసం కొంత ఆస్తులు అమ్ముకొని కేవలం రాష్ట్ర ప్రజల కోసం పనిచేసిన ఏకైక నాయకుడు మన ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ మాత్రమేనన్నారు ఇప్పటికి కూడా అధికారంలో ఉన్న ఎవరైనా ఉన్నాయంటే అడిగి తెలుసుకుని ఎక్కడ కూడా ఎవరికి ఇబ్బందులు కలిగించకుండా అన్నారు అందుకోసమే కూటమి ప్రభుత్వంలో ఎవరికి ఎక్కడ ఇబ్బందులకు గురి కాకుండా గత 11 సంవత్సరాలుగా పార్టీ కోసం పనిచేశారు రాబోయే రోజుల్లో కూడా పార్టీ కోసం పనిచేసిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, లాయర్ సతీష్,వేణు ఖాజావలి,జమీర్, కత్రిమల సుబ్బు ,ధనుంజయ పవన్ కళ్యాణ్ అభిమానులు పసుపులేటి సురేష్, చెన్నకేశవ సంపత్,రమేష్, అంగజాల వినోద్, మధు రామాంజనేయులు సూరి,నాగార్జున, అనిల్,శ్యాము, సుమంత్ , కొట్టల సూర్యనారాయణ,నాగన్న, ఉగ్ర నరసింహ,జనసేన పార్టీ నాయకులు, చిరంజీవి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అన్నప్రసాద పథకానికి విరాళం



**శ్రీశైలం(దేవస్థానం) :** అన్నదాన పథకానికి శుక్రవారం రోజున కర్నూలు జిల్లా వాస్తవ్యులు కె. సురేష్ రూ.1,00,116/- లను విరాళంగా సహాయ కార్య నిర్వహణాధికారి జి.స్వాములుకు అందజేశారు. అనంతరం ఆలయ అధికారులు దాతకు స్వామివారి శేష వస్త్రం, చిత్రపట జ్ఞాపిక, లడ్డు ప్రసాదాలు బహూకరించారు.

## స్థానిక సమస్యల పరిష్కారానికై గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా చైతన్య యాత్ర -సిపియం

**దేవనకొండ,మార్చి 14 టుడే పల్లె సాక్షి** రాష్ట్రంలో గత పది సంవత్సరాలు నుండి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన నేపథ్యంలో ఆకాశాన్నంటిన ధరలు, పెరుగుతున్న విద్యుత్ భారాలు, ఉపాధి అవకాశాలు తగ్గి ఆదాయాలు తగ్గిపోవడంతో పేద, మధ్యతరగతి ప్రజల బతుకులు అగమ్య గోచరంగా మారాయని గ్రామీణ ప్రాంతాల్లో అద్వానమైన రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, సిసి రోడ్లు లేవని, తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని,అవకాశలు ఉన్న సాగునీటి సమస్యలను పరిష్కరించడంలో పాలక పక్షాలు విఫలమయ్యావని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేవీ నారాయణ, బి వీరశేఖర్ లు విమర్శించారు. శుక్రవారం నాడు మండలంలో ప్రజా చైతన్య యాత్రను కుంకునూరు గ్రామంలో ప్రారంబించారు సిపిఎం నాయకులు కె.వి నారాయణ బి విర శేఖర్ లు ప్రజలతో మాట్లాడారు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా చైతన్య యాత్ర న చేపట్టిందని. ఈ యాత్రలో ప్రజలు పాల్గొని తమ సమస్యలు తెలియజేయాలని వారు కోరారు రాష్ట్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వంలోనైనా తమ సమస్యలు పరిష్కారం అవుతాయని, బడ్జెట్లో రాయితీలు ఏమైనా ప్రకటిస్తారని 9 నెలలుగా ఆశతో ఎదురుచూసిన ప్రజలకు నిరాశ ఎదురయిందని ఈ ప్రభుత్వానికి కూడా




మాటలకు చేతలకు పొంతన లేదని విద్యుత్ ఛార్జీలు ఒక రూపాయి పెంచనని చెప్పిన కూటమి నాయకులు అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల నుండే విద్యుత్ భారాలు వేయడం మొదలుపెట్టారని పేర్కొన్నారు ఇప్పటికీ 16 వేల కోట్లు విద్యుత్ భారాలను ప్రజలపై వేశారని. స్మార్ట్ మీటర్లు పగలగొట్టండన్న చంద్రబాబు గుట్టుచప్పుడు కాకుండా స్మార్ట్ మీటర్లను బిగిస్తున్నారని. సూపర్ సిక్స్ పథకాల్లో భాగమైన మహిళలకు ఉచిత బస్సు, నెలకు 1500 రూపాయలు, చదువుకున్న నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ప్రస్తావన బడ్జెట్లో కనబడలేదని ఢిల్లీ లో కూటమి ప్రభుత్వమని పోయినపుడల్లా బిజెపి నాయకులను ప్రసన్నం చేసుకోవడం ఎలా అనే తపన తప్పా రాష్ట్ర అభివృద్ధి కొరకు, విభజన హామీల్లో ప్రకటించిన ప్రకారం నిధులు రాబట్టుకోవడంలో శ్రద్ధ కనబరచడంలేదుని విమర్శించారు. హంద్రీ నీవా పెండింగ్ పనుల పూర్తి , పంట కాలువ నిర్మాణం ,గుండ్లకొండ దగ్గర స్లూయిస్ ఏర్పాట్ పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని వారు విమర్శించారు సాగు, తాగునీరు మౌలిక సదుపాయాల పై ప్రభుత్వాల తీవ్ర నిర్లక్ష్య వైఖరి కనబరుస్తున్నాయని ఈ నేపథ్యంలో ప్రజా చైతన్య యాత్రలో వచ్చిన సమస్యలపై ఈ నెల 28వ తేదీన మండల కేంద్రంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు యం.అశోక్ స్థానిక నాయకులు కే. శ్రీనివాసులు, సింహాద్రి ,వెంకటేశ్వర్లు, వీరేంద్ర, సూర్యచంద్ర తోపాటు గ్రామ ప్రజానీకం పాల్గొన్నారు.

APTEL 2022 / 16169
టుడే పల్లె సాక్షి
కర్నూలు నంద్యాల

## వాలంటీర్ వ్యవస్థను కొనసాగించాలని మర్చ్ 17

# చలో విజయవాడ జయప్రదం చేయండి : సిఐటీయు

**ఎమ్మిగనూరు మార్చ్ 14,పల్లె సాక్షి** వాలంటీర్ వ్యవస్థను కొనసాగించాలిని చలో విజయవాడను జయప్రదం చేయాలనీ శుక్రవారం సిఐటీయు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఏపీ గ్రామ వార్డు వాలంటీర్ యూనియన్ గౌర అధ్యక్షులు సురేష్ సిఐటీయు మండల కార్యదర్శి రాముడు వాలంటీర్ యూనియన్ కార్యదర్శి నవీన్ మాట్లాడుతూ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే వాలంటీర్స్ కి 5000 నుండి 10000రూ ఇస్తం అని హామీ ఇచ్చారు కొట్టి మీ ప్రభుత్వం వచ్చిన తర్వాత వాలంటర్స్ గురించి పట్టించకపోవడం లేదు ఈ బడ్జెట్ లో




అయినా ప్రవేశపెట్టాలని వాలంటీర్స్ ను విధుల్లోకి తీసుకోవాలని వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు, వెంటనే పెండింగ్ లో ఉన్న వేతనాలు చెల్లించి వాలంటీర్ వ్యవస్థను కొనసాగించేలాగా ప్రభుత్వం వెంటనే ప్రకటన చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ఈ నెల 17వ తేదీన చలో విజయవాడలో మహాధర్నా కార్యక్రమాన్ని ప్రతి వాలంటీర్ జయప్రదం చేయాలని కోరుతూ ఈ కార్యక్రమంలో ఏపీ గ్రామ వార్డు వాలంటర్ యూనియన్ నాయకులు రవి, కుమార్, లోకనాథ్, రమేష్, గఫూర్, నవిన్, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు

## వెల్దుర్తి తాగునీటి సమస్య

# పరిష్కరించండి

**ప్రభుత్వాలు మారిన త్రాగునీరు సమస్య తీరదు**

**వెల్దుర్తి మార్చ్ 14 పల్లె సాక్షి )** మండల కేంద్రం వెల్దుర్తి లో తాగునీటి సమస్య కొన్ని ఏళ్లగా అలాగే ఉన్నది నీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వెల్దుర్తి లో త్రాగునీరు 6 రోజులకు ఒకసారి వస్తాయి అవే నీరు వాడుకకు తాగడానికి గ్రామపంచాయతీ సర్పంచులు మారుతున్నారు ప్రభుత్వాలు మారుతున్నాయి. కానీ వెల్దుర్తి తాగునీటి సమస్య పరిష్కరించలేదు. ఎండాకాలం వస్తే సమస్య మరి ఎక్కువ అవుతుంది ఇప్పటికైనా ప్రభుత్వం నాయకులు అధికారులు తాగునీటి సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## పక్షవాతముతో మంచానబడిన వారికి

# దాతల సహకారం

**పోరుమామిళ్ల,14 మార్చి పల్లె సాక్షి** కడప జిల్లా కాశినాయన మండలం నర్సాపురం గ్రామంలో ఎక్కలూరి శ్రీదేవి, భర్త ఎక్కలూరి సంజీవ రాయుడు నివాసం ఉంటున్నారు



ఈమె భర్త రెండు సంవత్సరాల క్రితం గుండెపోటుతో మరణించాడు. రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి శ్రీదేవి కుటుంబానిది. వారికి ఇద్దరు కుమారులు. భర్త సంజీవ రాయుడు మరణంతో ఆమె కూడా పక్షవాతం సోకి మంచానికే పరిమితమైంది. బిడ్డలు చదువుకోవడానికి స్తోమత లేక అనారోగ్యంతో ఉన్న తల్లిని ఆసుపత్రులలో చూపిస్తూ అనాధలుగా మారిపోయారు. రెండు సంవత్సరాలుగా మంచానికే పరిమితమై నరకయాతన అనుభవిస్తున్నది. మా అమ్మను ఆదుకోవాలని వారి బిడ్డలు వేడుకుంటున్న దీనస్థితి చాలా విచారకరం. ఈ విషయాన్ని గమనించిన మూలపల్లె పాఠశాల ప్రధానోపాధ్యాయులైన జీ.వి చంద్రశేఖర్, పవిత్ర రంజాన్ మాస ఉపవాసాల సందర్భంగా ముస్లిం సోదరుల సహకారంతో వారి కుటుంబానికి ఇంటి సామాగ్రిని , బట్టలు,కొంత నగదును మరియు బీరువాను అందించడం జరిగింది. ఆ కుటుంబానికి సహాయం అందించిన ముస్లిం సోదరులకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను మరి కొంతమంది దాతలు ముందుకు వచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకోవాల్సిందిగా మనవి చేస్తున్నానన్నారు . ఈ కార్యక్రమంలో మిత్రుడు ఏ.వి నాగేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

# యువతను నట్టేట ముంచింది జగనే...

**అన్ని వర్గాలకు న్యాయం చేసేది కూటమి ప్రభుత్వం మాత్రమే**

**కోట్ల జయ జయ సూర్యప్రకాశ్ రెడ్డి**

**డోన్,మార్చి 14 ( పల్లెసాక్షి )** గత అయిదేళ్ల పాలనలో యువతను నట్టేట ముంచారని కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో యువతకు



ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాల్సింది పోయి యువత కు గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసలుగా చేసి, రాష్ట్రంలో సులభంగా డ్రగ్స్ లభించేలా చేశారని విమర్శించారు. ప్రజలను మోసం చెయ్యడంలో మాజీ ముఖ్యమంత్రి ప్రస్తుత పులివెందుల ఎమ్మెల్యే జగన్ ఆరితేరిపోయారని కోట్ల ఆరోపించారు. గత ఐదు సంవత్సరాల కాలం లో రాష్ట్రంలో కొత్త పరిశ్రమలు రాకపోగా జగన్ ధన దాహానికి, కమీషన్ల కక్కుర్తి కి ఉన్న పరిశ్రమలు కూడా పక్క రాష్ట్రానికి తరలి పోయాయని అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు ఉపాధి పథకాలు దూరం చేసి ఆ నిధులు మొత్తం పక్కదారి పట్టించారన్న విషయం అందరికీ తెలుసన్నారు. ఆయన పరిపాలనలో నిరుద్యోగం 24శాతం పెరిగి దేశంలో మన రాష్ట్రం మొదటి స్థానానికి చేరిందన్నారు. ఆయన అధికారంలోకి రావడానికి తప్పుడు హామీలు ఇచ్చి మోసం చేశారని భగ్గుమన్నారు. ప్రతి సంవత్సరం ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తామని చెప్పి ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని ఆయన తెలిపారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న 2014-2019లో 16లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ ఇచ్చారని అదే జగన్ అయిదేళ్ల పాలనలో కేవలం 9 లక్షల మందికి మాత్రమే ఇచ్చిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. అందులో కూడా రూ.4271కోట్ల మేర ఆయన బకాయి పెట్టి పదవి నుంచి దిగిపోయారని పేర్కొన్నారు. ఆయన అయిదేళ్ల పాలనా కాలంలో 2100 మంది నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారని మండిపడ్డారు. రాష్ట్ర విభజన అయిన 2014 నాటికి రాష్ట్రంలో కేవలం 5వేల ఐటీ ఉద్యోగ అవకాశాలు ఉంటే వాటిని 2019 నాటికి 35 వేలకు పెంచిన ఘనత నాటి ఐటీ మంత్రిగా పని చేసిన నారా లోకేష్ కు దక్కుతుందని కోట్ల అన్నారు. గత 9 నెలల కాలంలో రూ.6.50లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించారని వాటి ఫలితాలు త్వరలోనే ప్రజలకు అందుతాయన్నారు. రాష్ట్ర యువతకు ఇన్ఫోసిస్ ఆధ్వర్యంలో నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నట్లు ఎంఎల్ఏ తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి రాష్ట్రంలో 16వేల ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయడానికి డీఎస్సీ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర భవిష్యత్తును మార్చగలిగే శక్తి ఒక్క చంద్రబాబుకు మాత్రమే ఉందని కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి స్పష్టం చేశారు.

## వెల్దుర్తి బస్టాండ్ లో ప్రయాణికులకు

# నిలువ నీడ లేదు

**ఆర్టీసీ, వారికి ప్రయాణికుల రద్దీ ఇక్కడ ఎక్కువ**

**వెల్దుర్తి మార్చి 14 పల్లె సాక్షి )** వెల్దుర్తి పాత బస్టాండ్ లో ప్రయాణికులకు నిలువ నీడ లేదు పంచాయతీ వారు గానీ ఆర్టీసీ వారు గానీ పట్టించుకోవడం లేదు ప్రయాణికులు భగభగ



మండుతున్న ఎండలో బస్సు వచ్చేంతవరకు అలాగే ఉండాల్సిందే, చల్వ పందిల్లు లేవు, తాగడానికి నీళ్లు లేవు, కూర్చోవడానికి స్థలం లేదు, ఇవన్నీ లేవు అడిగినా అల్లుడు లేదు, ఆర్టీసీ వారికి వెల్దుర్తి నుండి ప్రయాణికులు రోజు వేల మంది వస్తుంటారు పోతుంటారు. క్రిష్ణగిరి మండలం నుండి కోడుమూరు మండలం నుండి బేతంచెర్ల మండలం నుండి వెల్దుర్తి నుంచి రోజు ప్రయాణికులు రద్దీగా ఉంటుంది ఆర్టీసీ బస్సులు ఎక్కడన్నా దిగాలన్న వెల్దుర్తికి కర్నూల్ కు డోన్ కు పోవడానికి బస్సు ఫుల్ అవుతుంది, ప్రయాణికుల రద్దీ ఎక్కువ ఆర్టీసీకి వెల్దుర్తి నుంచి ఆదాయం ఎక్కువ, ఒక్క డోన్ బస్సుకు మాత్రమే వెల్దుర్తి మీదుగా కర్నూల్ డోన్ తిరుగుతున్నాయి, మిగతా బస్సులు రావు, అందుకే డోన్ ఆర్టీసీ వారు ప్రయాణికుల కోసం ఒక్క సౌకర్యం కూడా కల్పించడం లేదు. వెల్దుర్తి పంచాయతీ వారు కూడా ప్రయాణికుల ఎటువంటి సౌకర్యం కల్పించడం లేదని బిజెపి మండల అధ్యక్షురాలు శాంతి ఈరోజు తెలిపారు. ఇప్పటికైనా ప్రయాణికుల కోసం ఆర్టీసీ వారు మరి ఈ పంచాయతీ వారు తగిన సౌకర్యం చలువ పందిళ్ళు కూర్చోవడానికి తాగడానికి నీటి వసతి కల్పించాలని ప్రయాణికులు కోరుతున్నారు

# చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి

**బెల్లంకొండ మార్చి 14,పల్లె సాక్షి,** ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్నందున మండలంలోని ప్రధాన కూడళ్ళు, జనాలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని




ప్రజలు ప్రయాణికులు అధికారులను స్వచ్ఛంద సంస్థలు నివాస సంక్షేమ సంఘాల వారు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.వివిధ గ్రామాల నుండి మండల కేంద్రానికి పలు పనులపై వచ్చే ప్రజలు తాగునీటి కోసం అల్లాడుతున్నారు.తమ దాహం తీర్చుకోవడానికి దుకాణ దారుల నుండి ఒక లీటర్ రూ.20 పెట్టి కొనాల్సిన పరిస్థితి మండల కేంద్రంలో ఏర్పడింది.ఇప్పటికైనా చలివేంద్రాలు ఏర్పాటు చేసి తమ దాహార్తిని తీర్చాలని ప్రజలు ప్రయాణికులు కోరుతున్నారు.

# పిఠాపురం పిలిచింది

**ఆవిర్భావ దినోత్సవ సభకు పయనం...గాండ్ల వీరాంజనేయులు**

**బెల్లంకొండ మార్చి 14,పల్లె సాక్షి,** కాకినాడ జిల్లా పిఠాపురం మండలం చిత్రాడలో శుక్రవారం జరిగే జనసేన ఆవిర్భావ సభ జయ కేతనంకు జనసేన మండల నాయకులు గాండ్ల వీరాంజనేయులు అడ్వకేట్ ఆధ్వర్యంలో పలు వాహనాల్లో సభ స్థలం కు జన సైనికులతో బయలుదేరి వెళ్లారు.సభకు వెళ్లే ముందు గాండ్ల వీరాంజనేయులు మీడియాతో మాట్లాడారు.2014 మార్చి 14వ తేదీన సరిగ్గా 11 ఏళ్ల క్రితం పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని స్థాపించటం జరిగిందన్నారు.నాటి నుండి పవన్ కళ్యాణ్ జనం మధ్య ఉండాలన్నదే తన ఆశయమని దానిని అనుగుణంగానే అడుగులు వేశారన్నారు.పక్క కార్యచరణతో ముందుకెళ్లారన్నారు.అవినీతికి తావు లేకుండా వ్యవస్థలు ఉండాలన్న నినాదంతో గొంతేతటం జరిగిందని పేర్కొన్నారు.పార్టీ ఇన్నాళ్లు అనేక రాజకీయ ఒడిదుడుకులకు ఎదుర్కొన్నా..! ఎక్కడ కూడా పార్టీ క్యాడర్ తగ్గలేదన్నారు.రానున్న రోజుల్లో రాష్ట్రంలో మరింతగా పార్టీ క్యాడర్ ను పెంచుకునే విధంగా ప్రతి ఒక జన సైనికుడు కృషిచేయాలని పిలుపునిచ్చారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**బెల్లంకొండ మార్చి 14,పల్లె సాక్షి,** మండలంలోని నాగిరెడ్డిపాలెం గ్రామం ఎస్టి కాలనీకి చెందిన అల్లూరి చెంచమ్మ(48)గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఉంటూ శుక్రవారం తుది శ్వాస విడిచింది. స్థానికుల సమాచారంతో చెంచమ్మ మృతి విషయం తెలుసుకున్న తెదేపా మండల కోర్-కమిటీ సభ్యులు వెన్నా సీతారామిరెడ్డి గ్రామ తెదేపా నాయకులతో కలిసి చెంచమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం మట్టి ఖర్చులకు ఆర్థిక సాయం అందించారు. నాయకులు మాట్లాడుతూ చెంచమ్మ కుటుంబానికి తెదేపా పార్టీ అండగా ఉంటుందన్నారు. వారి వెంట టి.కిచ్చారెడ్డి బద్దురి వీరారెడ్డి బద్దూరి వెంకటకృష్ణారెడ్డి బద్దూరి సుబ్బారెడ్డి మాజీ సర్పంచ్ చావలి ఎరుకలయ్య భుతుకూరి గోవిందరెడ్డి వల్లెపు శ్రీరామ్మూర్తి తురక వెంకటస్వామి పొన్నం వెంకటేశ్వర్లు పాస్టర్ జయరాజు యాదగిరి సంజీవులు ఈమనీ వేలాద్రి గణపతి తదితరులు ఉన్నారు.



# ఏపిలో రేపటి నుంచి ఒంటిపూట బడులు

**కడప బ్యూరో, మార్చి 14 పల్లె సాక్షి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పాఠశాలలకు ఈ నెల 15 నుంచి ఒంటిపూట బడులు ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 23 వరకు కొనసాగుతాయి. ఉదయం7.45 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు తరగతులు నిర్వహిస్తారు. పదో తరగతి పరీక్షలు జరిగే పాఠశాలల్లో మాత్రం.. ఆ పరీక్షలు ముగిసే వరకు మధ్యాహ్నం 1.15 నుంచి సా.5 గంటల వరకు తరగతులు ఉంటాయని రాష్ట్ర విద్యాశాఖ అధికారుల సమాచారం.



## కాశీనాయన ఆశ్రమంలో కూల్చిన కట్టడాలను

# ప్రభుత్వమే పునః నిర్మించాలి

**ఆశ్రమ అభివృద్ధికి శాశ్వత రక్షణ కల్పించాలి..**

**బద్వేలు, మార్చి 14 పల్లె సాక్షి ప్రతినిధి** కాశినాయన మండలం జ్యోతి క్షేత్రంలో ప్రభుత్వం కూల్చి వేసిన కట్టడాలను ప్రభుత్వమే నిర్మించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేసారు . సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్, కడప జిల్లా కార్యదర్శి జి. చంద్రశేఖర్, కార్యదర్శి వర్గ సభ్యులు వి.అన్వేష్, జిల్లా కమిటీ సభ్యులు కె. శ్రీనివాస రెడ్డి లతో కూడిన సిపిఎం బృందం శుక్రవారం కాశి నాయన క్షేత్రం లో పర్యటించారు. ఈ సందర్భంగా గత వారం రోజులుగా దశల వారీగా కూల్చివేసిన కట్టడాలను పరిశీలించి, ఆశ్రమ పెద్ధలతో చర్చించారు. ఈ సందర్భంగా రాంభూపాల్ మాట్లాడుతూ కరువు ప్రాంత రైతుల సహాయంతో మూడు దశాబ్దాలుగా నిర్వహిస్తున్న ఆశ్రమ కట్టడాలను నిర్ధయగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వ అటవీశాఖ కూల్చివేశారన్నారు. తెలుగుదేశం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గత డిసెంబర్ నెలలో ఇచ్చిన ఆదేశాలతోనే కూల్చివేసారని ఆశ్రమ పెద్దలు చెబుతున్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల వల్ల



కూల్చిన కట్టడాలను లోకేష్ డబ్బులతో నిర్మిస్తున్నట్లు ప్రచారం చేయడం అభ్యంతరకర మన్నారు. ప్రభుత్వమే కట్టడాలను పునః నిర్మించి శాశ్వత రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. గత 12 సంవత్సరాలుగా ఆపివేయబడ్డ గర్భగుడి పనులు ప్రారంభానికి అనుమతులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. తోటి మనుసుల ఆకలి తీర్చడానికి రైతులు తాము పండించిన ధాన్యం లో కొంత భాగం ఆశ్రమానికి రాయలసీమ జిల్లాలలోని ప్రజలు ఇవ్వడం ఆనవాయితీ గా వుంది. ప్రభుత్వం ప్రచారం చేసుకుంటున్న అన్నా క్యాంటిన్, డొక్కా సీతమ్మ భోజనాల కంటే ఎన్నో రెట్లు నాణ్యమైన భోజనం ఇక్కడ అందిస్తున్నారు. వందలాది ఒంటరి మహిళలు ఈ ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్నారు. ఇలాంటి సేవాకార్యక్రమాలను ప్రోత్సాహించాల్సిన ప్రభుత్వం ఇలాంటి చర్యలకుపాల్పడడం సరికాదు. స్వయం ప్రకటిత హిందూ మత రక్షకుడు పవన్ కళ్యాణ్ ఇంతటి దుర్మార్గంపై వారం రోజులుగా స్పందించికపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ళ మండల కార్యదర్శి యన్.. భైరవ ప్రసాద్, బి.మఠం కార్యదర్శి సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

EDITED&PUBLISHED AND OWNED BY EDITOR:V.LINGAMURTHY. PUBLISHED AT DOOR NO:4/83,BC COLONY, KAMBALADINNE (V), PEDDAKADUBUR (M), KURNOOL (D), ANDRA PRADESH, PINCODE:518360.MURTHY OFFSET PRINTERS D.NO:4/83,KAMBALADINNE (V), PEDDAKADUBUR (M), KURNOOL (D), ANDRA PRADESH, CONTACT NO:9000367833.RNI,APTEL/2022/82037 E-MAIL ID:pallesakshi2022@gmail.com